జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 14 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## రెండో జాబితా విడుదల చేసిన పీకే..

- ఆ విషయంలో వీడని సస్పెన్స్..!
- ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై బరిలో దిగనున్న రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని గతంలో పీకే ప్రకటించారు
- అయితే ఇప్పటికే తన పార్టీ అభ్యర్థులతో రెండు జాబితాలు ప్రకటించిన ఆయన..
- రాఘోపూర్ స్థానాన్ని మాత్రం ఇంకా ఏ జాబితాలో పెట్టలేదు.



## రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దు

# రాజధాని అభివృద్ధికి ముందడుగు

- రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు..
- రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- రైతుల సమస్య పరిష్కారానికి ముగ్గురితో కమిటీ
- సీఆర్డీఏ భవనాన్ని అట్టహాసంగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**అమరావతి**

మొన్నటి వరకు అధికారంలో ఉన్న నాయకులు అమరావతి రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు.. అపహాస్యం చేశారు. భూములు ఇచ్చిన రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జీం7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ - మిగతా3లో



## నమ్మించి మోసం చేశారు

- నకిలీ మద్యం కేసు.. సంచలన విషయాలు బయటపెట్టిన జనార్దన్‌రావు
- వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ
- "ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు.
- కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు.
- నకిలీ మద్యం తయారీకి సంబంధం లేదు
- రమేశ్‌తో చిన్నప్పటి నుంచి నాకు పరిచయం ఉంది






# 'సూపర్ జీఎస్టీ' ఈవెంట్‌కు ఆహ్వానం

- ప్రధాని మోదీతో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్
- ఢిల్లీలో ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశం
- కర్నూలు, విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలకు రావాలని విజ్ఞప్తి
- నవంబర్‌లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు
- 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తిచేసుకున్న ప్రధానికి ప్రత్యేక అభినందనలు
- ప్రజలకు మేలు చేసే జీఎస్టీ సంస్కరణలను ప్రశంసించిన సీఎం

**ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరగనున్న రెండు కీలక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం, తన పర్యటన వివరాలను చంద్రబాబు ట్వీట్ చేసి వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోదీని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు, త్వరలోనే కర్నూలులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి కూడా రావాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తీసుకొచ్చిన నూతన తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను వేడుకగా జరిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అంతకుముందు, ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని చేరుకున్నందుకు ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## మద్రాస్ హైకోర్టుకు మందలింపు..

కరూర్ కేసు సీబీఐకి అప్పగింత

న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు

మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం



# రాజధాని అభివృద్ధికి ముందడుగు





-మొదటిపేజీ తరువాయి

పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ%-%స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారౌభం కావాలి. అమరావతి అభివద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చిల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు. రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు



**తిరుపతి :** ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.

**రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు**

నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ంఔఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ంఔఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు. మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో ం5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు. 2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ంఔఖీ బార్ లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు.గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో ం3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ. గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ంఔఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో ం4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్.బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. ంఔఖీ బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు.మొదట కల్తీ మద్యం బాటిల్స్ ంఔఖీ బార్ లో నే విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో బాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి జనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్, సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్ధనరావు పర్యవేక్షణ చేయమన్నారు.2025 మే, జూన్ లో ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచం ద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడని తెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకుని జనార్ధన్ ఇండియాకు వచ్చాడు" అని రిపోర్టులో పొందుపరిచారు.

## వైసీపీ నేతల్లో అసంతృప్తులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమి వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లో సరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు. ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను, కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలం సన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు. కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్లు చెబుతున్నారు. మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగి చేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నేతల పరిస్థితి "ముందుకెళ్తే నుయ్యి, వెనక్కి వస్తే గొయ్యి" అన్నట్లు మారింది. కొత్త పార్టీల విధానం, పనితీరు తమ రాజకీయ ధోరణికి సరిపోకపోవడం వల్ల వారు అసహనంతో ఉన్నారని చెబుతున్నారు. తమ గత రాజకీయ జీవితం వైసీపీ, అంతకు ముందు కాంగ్రెస్ వాతావరణంలో సాగిందని, ఇప్పుడు కూటమి పార్టీల ధోరణి పూర్తిగా భిన్నంగా ఉందని కొందరు సన్నిహితుల వద్ద వాపోతున్నారని సమాచారం.ఇలా, ఈ రాజకీయ వలసదారుల భవిష్యత్తు ఏ దిశలో సాగుతుందో, నిజంగా ఎవరైనా మళ్లీ వైసీపీలో చేరుతారా లేదా అన్నది చూడాల్సిందే. కానీ ఈ ప్రచారం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎడవల్లి సుజిత

**సుజిత పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి**



**రాజంపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రాజంపేట నియోజకవర్గం ములక్కాయలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహా రాజు గారి సతీమణి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ నేడు ఆమె మరణించగా ఆమె మరణ వార్త గ్రామస్తుల ద్వారా తెలుసుకొని నేడు సోమవారం ఆ గ్రామానికి చేరుకొని ఎడవల్లి సుజిత పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఆరోగ్యంగా తొందరగా కోలుకొని ఇంటికి వస్తాదనుకున్న కుటుంబ సభ్యులు ఎంతో ఆశగా ఎదురు చూస్తుండగా ఆమె మరణ వార్త విని కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదన చెంది ఉంటారు. కానీ వారి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి గుండె నిబ్బరంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'నేను తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా రావాలి..

-మొదటిపేజీ తరువాయి

జోగి రమేష్.. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భార్యా బిడ్డల సాక్షిగా ఏ తప్పూ చేయలేదని, నకిలీ మద్యం కేసుతో అసలు తనకు సంబంధమే లేదని స్పష్టం చేశారు. ఈ కథ మొత్తం చంద్రబాబుదేనని, సిట్ చీఫ్‌కు కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ అంతా కూడా చంద్రబాబే అందిస్తున్నారని మండిపడ్డారు. 'జనార్ధన్ పిల్లల్ని వేధించి నాపై తప్పుడు కేసులు పెట్టించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తే తప్పుడు కేసుల్లో ఇరికించారు.లైడిటెక్టర్ పరీక్షలకు నేను రెడీ.. చంద్రబాబు మరి నువ్వు?. నకిలీ లిక్కర్ స్కాం కేసులో నా ప్రమేయం లేదు. నాకు సంబంధం ఉందని నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధమే. నా భార్య,పిల్లలతో తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా కుటుంబంతో తిరుమలకు రావాలి. అక్కడ నేను తప్పు చేశానని నువ్వు చెబితే నేను ఏ శిక్షకైనా సిద్దమే. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా జనార్ధన్‌తో నా పేరు చెప్పించారు. రిమాండ్ రిపోర్టులో నా పేరు లేదు. కృష్ణాజిల్లా నా అడ్డా. నేను ఇక్కడే ఉంటా. నాపై చేస్తున్న ఆరోపణల్ని మీ ఇంట్లో వాళ్లు కూడా నమ్మరు' అని జోగి రమేష్ స్పష్టం చేశారు.

## నమ్మించి మోసం చేశారు.

**అమరావతి:** నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. "ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని చెప్పారు. ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. నన్ను కావాలనే ఆఫ్రికాలోని నా మిత్రుడి వద్దకు పంపారు. జోగి రమేశ్ తన మనుషులతో లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తెదేపా వారిని చంద్రబాబు సస్పెండ్ చేయడంతో ప్లాన్ మార్చారు. ఇబ్రహీంపట్నంలోనూ సరకు తెచ్చి పెట్టాలన్నారు. ఇబ్రహీంపట్నం గోదాములో ముందురోజే సరకు తెచ్చిపెట్టారు. మళ్లీ లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. సాక్షి మీడియాను కూడా ముందే అక్కడ ఉంచారు. పథకం ప్రకారం చంద్రబాబు సర్కారుకు చెడ్డపేరు వచ్చిందని రమేశ్ చెప్పారు. అనుకున్నట్టే అంతా జరిగింది.. నువ్వు ఆఫ్రికా నుంచి రావొద్దని చెప్పారు. అంతా నేను చూసుకుంటా.. బెయిలిప్పిస్తా అని హామీ ఇచ్చారు. ఆ తర్వాత హ్యాండిచ్చారు. నా తమ్ముడిని కూడా ఇరికించారు. జయచంద్రారెడ్డికి వచ్చే ఎన్నికల్లో సీటు రాదని జోగి రమేశ్ నమ్మించారు. జయచంద్రారెడ్డికి.. నకిలీ మద్యం తయారీకి సంబంధం లేదు. రమేశ్‌తో చిన్నప్పటి నుంచి నాకు పరిచయం ఉంది. నమ్మించి మోసం చేశారు. అందుకే బయటకు వచ్చి నిజం చెబుతున్నా" అని జనార్దన్‌రావు తెలిపాడు.

## పాలిటిక్స్‌కి రాయపాటి ఫ్యామిలీ దూరం

**గుంటూరు :** రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన చాలా కుటుంబాలు తర్వాత కనుమరుగ య్యాయి. అటువంటి జాబితాలో చాలా కుటుంబాలు ఉన్నాయి. అయితే గుంటూరు జిల్లాలో తనకంటూ రాజకీయం చేసిన రాయపాటి కుటుంబం ఇప్పుడు.. స్వచ్ఛంద విరమణ చేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితులు దాపురించాయి. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభలో అడుగుపెట్టారు రాయపాటి సాంబశివరావు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఆయన గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో టిడిపిలోకి వచ్చారు రాయపాటి. ఒకసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఎన్నికల్లో ఆయనకు కానీ.. కుటుంబానికి కానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో ఎన్నికలకు ముందు రాయపాటి కుమారుడు టిడిపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబానికి ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. అందుకే ఆ కుటుంబం పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.1982లో తెలుగుదేశం పార్టీ ( ఆవిర్భవించింది. ఆ సమయంలో యువజన కాంగ్రెస్ లో ఉన్నారు రాయపాటి సాంబశివరావు. కమ్మ సామాజిక వర్గం నేత కావడంతో ఆయనను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ. తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ చేసింది. అప్పుడు ఆయన వయసు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే. అటు తరువాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదిగారు రాయపాటి. 1996, 1998, 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. 2014లో టిడిపి తరఫున పోటీ చేసి మరోసారి పార్లమెంట్ సభ్యులు అయ్యారు. 2019లో టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో తనతో పాటు తన కుమారులను పోటీ చేయించాలని చూశారు. కానీ మారిన సమీకరణ నేపథ్యంలో చంద్రబాబు చాన్స్ ఇవ్వలేదు. 2024 ఎన్నికల్లో రాయపాటి సాంబశివరావు నరసారావు పేట పార్లమెంట్ సీటును ఆశించారు. గుంటూరు నుంచి కూడా అవకాశం కోరారు. కుమారుడు రంగారావుకు సత్తెనపల్లి టికెట్ అడిగారు.

## గొట్టిపాటికి కలిసి రాని కాలం

**విజయవాడ :** కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం ఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం చార్జీలను తగ్గించింది. చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగా వెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది.

# మహిళా రైతు సూరం శ్రీదేవి జాతీయ స్థాయి గౌరవం







**రామాపురం అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లాజాతీయ స్థాయిలో ఢిల్లీలో శనివారం నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, వ్యవసాయ రంగంలో విశిష్ట సేవలు అందించిన రైతులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రధాని నరేంద్ర మోదీ గౌరవించారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ, అన్నమయ్య జిల్లా రామాపురం మండలం, నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు శ్రీమతి సూరం శ్రీ దేవి ప్రకృతి వ్యవసాయంలో సాధించిన విశేష విజయాలకు గుర్తింపుగా జాతీయ పురస్కారం లభించింది.దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన నేషనల్ రూరల్ లైవ్‌లీహుడ్స్ మిషన్ కింద శ్రీదేవి గారికి ఈ గౌరవం లభించింది. ఆమె పర్యావరణ అనుకూలమైన సాగు విధానాలపై గ్రామీణ మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు. అధికారులు తెలిపినదాని ప్రకారం శ్రీదేవి గారి కృషి వల్ల స్థానిక రైతుల్లో ఉత్పాదకత పెరగడమే కాకుండా రసాయనాలపై ఆధారపడటం తగ్గింది. ఆమె నాయకత్వం వల్ల అనేక మంది మహిళలు ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించి పర్యావరణానికి మేలు చేస్తూ, తమ జీవనోపాధిని మెరుగుపరుచుకున్నారు .ప్రధాని నరేంద్ర మోదీ గారు శ్రీదేవీగారి త్యాగం, కృషిని ప్రశంసిస్తూ "ఆమె సేవలు భారత గ్రామీణ మహిళల శక్తి, సహనానికి ప్రతీక" అని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న జాతీయ లక్ష్య సాధనలో ఇలాంటి ఆదర్శ మోడల్స్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట మోహన్ గారు పలు గ్రామీణ అభివృద్ధి అధికారులు శ్రీదేవి గారిని అభినందిస్తూ, ఆమె గౌరవం రాష్ట్రానికి మరింత ప్రతిష్ఠ తీసుకువచ్చిందని పేర్కొన్నారు.ఈరోజ రామాపురం ఆర్ఎస్కే నందు జరిగిన అభినందన సభలో గౌరవ మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్ గారు మరియు మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి గారు పాల్గొని శ్రీదేవి గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇద్దరు మాట్లాడుతూ శ్రీదేవి లాంటి వారు ఎంతోమందిని అభివృద్ధి చేయాలని ప్రతి గ్రామంలోనూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని అలాగే ఇన్పుట్స్ ప్రజల చేత తయారు చేయించాలని తెలియజేశారూ.శ్రీదేవి గారు మోడీ చేత ప్రశంసా పత్రాన్ని అందుకోవడం చాలా గర్వకారణం అని తెలియజేశారు. శ్రీదేవి గారిని శాల్వాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి ప్రకృతి వ్యవసాయ మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్, మోడల్ మేకర్ సదాశివరెడ్డి సూరం వెంకటరామిరెడ్డి సుధాకర్ కదిరినిషా రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరమ్మ డాక్రాగ్రూప్ పై మెప్మా అధికారులు కాకుండా మరొక డిపార్ట్మెంట్ తో విచారణ చేపట్టాలని బాధితులతో కలిసి వినతి పత్రం అందజేసినరు

మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శెట్టిపల్లి సాయికుమార్



**రాయచోటి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లా రాయచోటి పఠనం సరస్వతి నగర్ లో ఉన్న శ్రీ చౌడేశ్వరమ్మ డ్వాక్రా గ్రూప్ కు సంబంధించి 11.1.2024వ తేదీన 12 లక్షలు లోన్ మంజూరు అయింది కానీ గ్రూప్ సభ్యులు 9 మంది అని చెప్పి ఒక్కొక్కరికి అకౌంటులో 97000 రూపాయలు మాత్రమే జమ చేశారు. మిగిలిన డబ్బులు ఏమైనాయని అడిగితే పొంతనలేని సమాధానాలు చెబుతూ దాటవేశారు ఈ విషయంపై అనేకమైన సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ విచారణలో మెప్మా సీఎంఎం అబ్బాస్ అలీ ఖాన్ విచారణను తప్పుడు డాక్యుమెంట్లతో తప్పుదావ పట్టించారు. గతం లో ఫిర్యాదు చేసిన 10 సందేహాలు ఏ ఒక్కటి కి లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వలేదు. మేప్మా వారు ఇచ్చిన అనఫిషియల్ డాక్యుమెంట్లో లోన్ చేసేముందు పొదుపు చూసి లోన్ మంజూరు చేస్తారు ఇద్దరికీ 15000 చొప్పున పొదుపు చూపించి 12 లక్షలు మంజూరు చేశారు ఈ కొత్త గ్రూపుకు తొలిసారి 12 లక్షలు ఎలా మంజూరు చేశారు. గ్రూపులో ఉన్న సభ్యులు నెలకు కట్టవలసిన డాక్రా డబ్బులు ఒక్కొక్కరు వారికి ఇష్టమొచ్చినట్లు డబ్బులు అకౌంట్లో జమ చేశారు ఈ విషయంపై గ్రూపు సభ్యుల మధ్య ఘర్షణ జరిగింది.ఈ విషయంపై మెప్మా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తే పొంతనలేని సమాధానం చెబుతూ దాటవేశారు. న్యాయం కోసం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారిని కలిసి విషయం పైన ఫిర్యాదు చేసినప్పటికీ 12.8.2025వ తేదీన ఒకటేసారి 4,16000 వేల రూపాయలు జమ చేశారు గ్రూపు సభ్యులు కనుక్కోక పోతే గ్రూపు సభ్యుల దగ్గరనే ఈ డబ్బులు కట్టించే ప్రయత్నం సభ్యులు లోను తిరిగి చెల్లించిన స్టేట్మెంట్ వారు నెలలు వారీగా కట్టిన అమౌంటు మెప్మో వారిచ్చిన అకౌంట్ స్టేట్మెంట్ ఏ ఒక్క నెల కూడా సరిపడే విధంగా టాలీ అవ్వలేదు. 12.8.2025వ తేదీన మెప్మా వాళ్ళు ఇచ్చిన స్టేట్మెంట్లో అప్పు 89,000 ఉండగా బ్యాంకు వాళ్లు ఇచ్చిన స్టేట్మెంట్లను 20.8.2025వ తేదీన డ్వాక్రా ఆర్పి భారతి ఇచ్చిన స్టేట్మెంట్లో కూడా 12.8.2025, 6,13,571 రూపాయలు అప్పుగా ఉంది .మెప్మా వారు మరి ఎందుకు ఇంత తేడాగా చూపిస్తున్నారు 21.8.2025వ తేదీన బొల్లు శివపార్వతి 2,36000 రూపాయలు 26.8.2025వ తేదీన 20,000 వేలు 6.9.2025వ తేదీన 1,60,000 వేల ఎవరికి తెలియకుండా ఒకటేసారి కట్టినారు 11 మంది గ్రూపు సభ్యులు ఉన్నప్పటికీ లోన్ గ్రూప్ ఫోటో అడిగినా కూడా ఇవ్వలేదు. 11 మంది వ్యక్తిగత పాసు బుక్కులు అప్పు మంజూరు చేసినట్లు చూపించలేదు. లోను ఒరిజినల్ డాక్యుమెంట్లు చూపించకుండా , కేవలం మాటలు చెప్పి కాలం వెల్లపుచ్చుతున్నారు. వారు రాసుకున్న తీర్మానం కూడా చూపించలేదు. మినిట్స్ బుక్కు ఎక్కడ ఉంది అని అడిగితే బ్యాంకు వారి దగ్గర ఉందని చెబుతున్నారు 24.1.2025వ తేదీన ఆర్పి భారతి దూదేకుల పల్లె అన్ని సంఘాల ఎస్ఎల్ఎఫ్ పొదుపులో నుంచి 3,50,000 రూపాయలు తీసుకువచ్చి పార్వతి, ఈశ్వరమ్మ తీసుకున్న అప్పుకు జమచేశారు. గ్రూపు సభ్యులకు తెలియకుండానే 9 మంది ఉన్న చౌడేశ్వరమ్మ గ్రూపు 11మంది ఉన్నట్లు చిత్రీకరించారు. దానికి సంబంధించి ఏ ఎవిడెన్స్ కూడా చూపించ లేకపోయారు. చౌడేశ్వరి గ్రూపు విషయంలో అనేక అవకతవకలు జరిగినట్లు తెలుస్తుంది. దూదేకులపల్లి ఆర్పి భారతి, తప్పుడు నివేదికలు ఇచ్చిన మెప్మా అధికారి అబ్బాస్ పై శాఖ పరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మేము కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశామని అక్కసుతో, ప్రశ్నించడానికి మా గొంతు నొక్కడానికి తప్పుడు నివేదికల ఆధారంగా నాపైన, గ్రూపు సభ్యురాలు భర్తల పైన ఆ వాస్తవాలు చెప్పి కేసు పెట్టించారు. సార్ ఒరిజినల్ డాక్యుమెంట్లు చూపించమని మీరు పలుసార్లు మెప్మా వారికి ఆదేశించిన కాలయాపన చేస్తూ వచ్చారు. వీరుపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నాం

# ప్రపంచంలో లేని రాజధాని నిర్మించాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆశయం

రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడే రాజధాని కావాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి కల

గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు

**రాయచోటి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** 25 పార్లమెంట్ స్థానాలకు మధ్యలో ఉన్నప్రదేశాన్ని రాజధానిగా ఎంపిక చేసి ప్రపంచంలో ఎక్కడా లేని రాజధానిని నిర్మించాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశయమని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకున్నా కూడా అన్ని అధిగమించి ఒకపక్క రాజధాని లేకున్నా కూడా భావితరాలకు ఆలోచించి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా గుంటూరు విజయవాడకు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని 25 పార్లమెంట్ స్థానాలకు కూడా మధ్యలో ఉన్న ప్రదేశాన్ని ఎంపిక చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కూడా వైసీపీ నాయకులు అందరూ హేళన చేసి మాట్లాడారు ఈరోజు ప్రపంచ లో ఉన్న అన్నిదేశాలలో హైదరాబాద్ పేరు చరిత్ర పుటలలో నిలిచిందంటే ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు రాజధాని నిర్మాణానికి కూడా భూములుఅవసరమవుతాయి కాబట్టి ఒక్క చంద్రబాబు గారి పిలుపుతోనే రైతులు స్వచ్ఛందంగా వచ్చి రాజధాని నిర్మాణం కొరకు 34 వేల ఎకరాలు ఇవ్వడం ఒక చరిత్రని ఆ చరిత్ర అమరావతి రైతులకు దక్కుతుందని తెలిపారు రైతుల అమరావతి రాజధాని కొరకు రోడ్లెక్కి శాంతియుతంగా ధర్నాలు చేస్తే కూడా వారిని అనేక రకాలుగా హింసించి వారిపై కేసులు పెట్టి లాఠీలు తోచితకబాది రక్త గాయాలు చేసినచరిత్ర వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని తెలిపారు అమరావతి రాజధానికి పరిశ్రమలు తెచ్చేందుకు రాత్రింబగళ్లు ఒకపక్క గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరొక పక్క గౌరవ ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు కష్టపడుతున్నారని తెలిపారు ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త రావాలని అది అమరావతి నుండి ప్రారంభం కావాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తెలిపారని చెప్పారు రైతులందరూ సుఖంగా సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు గారి యొక్క ధ్యేయమని తెలిపారు అమరావతి రాజధాని వల్ల రైతుల్లో ఎంతో ఆనందం వారి ముఖాల్లో కనబడుతుందని వారందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు



## జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఆదా

ప్రతి దుకాణం ముందు జిఎస్టి తగ్గింపు వివరాలు ఉంచాలి

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి నిరుపేద కుటుంబానికి 6000 నుండి 15వేల వరకు ఆదా

ప్రజా సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం

జీఎస్టీ అవగాహన సదస్సులో రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట అక్టోబర్ 13(ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** జిఎస్టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు. సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన జిఎస్టి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి కనీసం 6000 రూపాయల 15000 వరకు ఆదా కలుగుతుందని, ప్రతి దుకాణం ఎదుట తగ్గించిన జిఎస్టి ప్రచురించాలని, అలాగే గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి జీఎస్టీ లో ఉన్న తేడాను వివరించాలని,ఇందుకు ప్రతి దుకాణదారులతో పాటు ప్రజలు కూడా జిఎస్టి తగ్గింపు వల్ల తాము పొందుతున్న ఆదానుతెలుసుకోవాలని, ప్రజా సంక్షేమం కోసం నిత్యం తపిస్తూ పాటుపడుతున్నది కూటమి ప్రభుత్వమే అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్, జీఎస్టీ స్పెషలాఫీసర్ నాగేంద్ర, రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్, తహసిల్దార్ పీర్ మున్నిసా, మునిసిపల్ కమిషనర్, శ్రీనివాసులు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.

## నకిలీ మద్యం పై బాపట్లలో వైఎస్సార్సీపీ నాయకుల ఆగ్రహం




**బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నకిలీ మద్యం తయారీతో అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నారని బాపట్ల వైఎస్సార్సీపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. నకిలీ మద్యం తయారీని పరిశ్రమలా మార్చి రాష్ట్రవ్యాప్తంగా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని వారు ఆరోపించారు.బాపట్ల సమన్వయకర్త, మాజీ ఉప సభాపతి కోన రఘుపతి. ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ నాయకులు కోకి రాఘవరెడ్డి, చిన్న పోతుల హరి కాగిత సుధీర్ బాబు, సిహెచ్. చెంచయ్య, మరుప్రోలు ఏడుకొండలు రెడ్డి, జోగి రాజా ఆధ్వర్యంలో సోమవారం బాపట్ల పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ శాఖ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి, అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మద్యాన్ని నియంత్రించిందని, రాష్ట్రవ్యాప్తంగా 43 వేల బెల్ట్ షాపులను మూసివేసిందని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు మళ్లీ వెలుగులోకి వచ్చాయని, కల్తీ మద్యం, డ్రగ్స్ విస్తరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రంలో ఏడాదిలో 21 శాతం అక్రమ మద్యం, డ్రగ్స్ కేసులు పెరిగినట్లు గణాంకాలు చూపుతున్నాయని, కూటమి ప్రభుత్వం మహిళల మాన, ప్రాణాల రక్షణలో విఫలమైందని వైఎస్సార్సీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లాయర్ రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వసంత!







**జి.కొండూరు:( అక్టోబర్ 13 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం జి.కొండూరుకు చెందిన లాయర్ పజ్జూరు రామకృష్ణ ఇటీవల మృతి చెందడంతో...విషయం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం జి.కొండూరుకు విచ్చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.అలాగే లాయర్ పజ్జూరు రామకృష్ణ మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే జి.కొండూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పజ్జూరు లక్ష్మీ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. టీడీపీ నేత పజ్జూరు శ్రీనివాసరావు (మీ సేవ శ్రీను)కు ఆమె బంధువులు,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మాఫియా రాజ్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న టీడీపీ ప్రభుత్వం

**నకిలీ మద్యం వెనుక టీడీపీ ముసుగు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన చంద్రబాబు**

**ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి చంద్రబాబు పాలనలో మద్యం మాఫియా ఉన్మాదం, వైసీపీ నిరసన ర్యాలీతో కదిలిన ఎమ్మిగనూరు ప్రజలు**






**ఏమ్మిగనూరు అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు, శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారు మరియు శ్రీ బుట్టా ప్రతుల్ గారు మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది. చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే. ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది. కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు, దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు, అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మందం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్త చూసింది. కాకలుతీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది ఇందులో బయటపడ్డ వాళ్లు ఎవరు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి తంబళ్లపల్లె ఇన్ఛార్జిగా పోటీచేసిన దాసరపల్లి జయంద్రారెడ్డి, ఆయన బావమరిది గిరిధర్రెడ్డి, మరొక టీడీపీ నాయకుడు కట్టా సరేంద్ర నాయుడు, మరొక వ్యక్తి జనార్దనరావు వీళ్లంతా ఒక ముఠా వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్లు అక్కడ అమ్మడం, టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది అందుకనే చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే ప్రభుత్వం మద్యం దుకాణాల మీద బురదజల్లి, వాటిని లేపేశాడు మొత్తం లిక్కర్ వ్యాపారాన్ని తన మనుషుల చేతిలో పెట్టి, అటు ఆ దందా, ఇటు ఈ కల్తీ లిక్కర్ దందా రెండూ చేస్తున్నాడు ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ఇప్పుడు డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నాడు అసలు జయచంద్రారెడ్డి తెలుగుదేశం మనిషే కాదు, ఈ నిందితులెవ్వరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్డుటు అని ప్రచారం చేస్తున్నాడు. అంటే అడ్డంగా దొరికిపోయిన వాడ్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు అంటాడు, దొరక్కపోతే వాడు చల్లగా ఈ కల్తీ మందు దందా చేస్తూ, దొరకలాగ నడుపుకుంటూ పోతాడు జయచంద్రారెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు రెండు సంవత్సరాలుగా ఎందుకు తెలయలేదు? గతంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యే చేసి, 2019లోకూడా టీడీపీ నుంచి పోటీచేసిన శంకర్యాదవ్కు టీడీపీ టిక్కెట్టు ఎందుకు ఇవ్వలేదు? దీనికి చంద్రబాబు సమాధానం చెప్పగలడా జయచంద్రారెడ్డికి ఏ బేసిస్ మీద టిక్కెట్లు వచ్చిందో చంద్రబాబుకు తెలియదా? వయా కిలారు రాజేష్, ఆతర్వాత లోకేష్ ఇదే కదా రూటు అంది అందరికీ తెలిసిందే కదా? శంకర్యాదవ్ దగ్గర డబ్బులు సరిపడా లేవు కాబట్టి, జయచంద్రారెడ్డి కట్టకట్టలు డబ్బులు ఇచ్చాడు కాబట్టి చంద్రబాబు ద్వారా లోకేష్ టిక్కెట్టు ఇప్పించాడు ఇది అందరికీ తెలిసిందే కదా? గడచిన ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడానికి ముందే జయంద్రారెడ్డి ఒక్క బటన్తో రాజేష్కు కట్టకట్టలు పంపడం, ఆ కట్టలు లోకేష్కు చేరడం, లోకేష్ చేరుకున్నాయని నిర్ధారించుకున్న తర్వాత చంద్రబాబు నాయుడు టిక్కెట్టు ఇవ్వడం. ఇదికదా వాస్తవం మరి వైయస్సార్సీపీ కోవర్టు అంటూ ఇప్పుడు ప్లే ఫిరాయించి ఎవర్ని మోసం చేద్దామని ఈ డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు పెద్దిరెడ్డిగారికి సన్నిహితుడైతే మీరెందుకు టిక్కెట్ ఇచ్చారు? పెద్దిరెడ్డ ఇతమ్ముడిమీద పోటీ ఎందుకు పెట్టారు? ఏడాదిన్నర తర్వాత మీకు కోవర్టుగా కనిపించాడా? అలా అయితే మా పార్టీనుంచి, మీరు డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇచ్చిన నెల్లూరు ఎంపీ వీపీఆర్ కూడా మా కోవర్టే, మాగుంట శ్రీనివాసులరెడ్డి మా కోటవర్టే. లావు కృష్ణదేవరాయులు మా కోవర్టే తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు మా కోవర్టేకోటంరెడ్డి శ్రీధర్రెడ్డి మా కోవర్టే. కొలుసు పార్థసారథి, రాం ప్రసాదర్రెడ్డి, అలాగే సుభాష్ ఈముగ్గురు మంత్రులూ మా కోవర్టులేనని చంద్రబాబు ఒప్పుకుంటున్నాడా? నీడన చూసి కూడా భయపడే చంద్రబాబు కోవర్టులను పెట్టుకుంటాడా? మీరు అడ్డంగా దొరికిపోయి, ఇలాటి పిచ్చి పిచ్చి కథలు చెప్తున్నారు మీరు ఎంత డిఫెన్స్లో ఉన్నారో అర్థం అవుతోంది వైయస్సార్సీపీకి చెందిన వారితో కలిసి ఆఫ్రికాలో ఈ కల్తీ లిక్కర్ కేసు నిందితులు వ్యాపారాలు చేశారు వారితో జయచంద్రారెడ్డికి సంబంధాలు ఉన్నాయంటూ ఇంకో డైవర్షన్ చేస్తున్నారు. ములకలచెరువు కల్తీ లిక్కర్ ఫ్యాక్టరీ ఆఫ్రికాలో ఉందా? ఆంధ్రప్రదేశ్లో ఉందా? ఇబ్రహీంపట్నం కల్తీ ఫ్యాక్టరీ ఆఫ్రికాలో ఉందా? ఆంధ్రప్రదేశ్లో ఉందా? తనకు ఆఫ్రికాలో డిస్టలరీలు ఉన్నాయని జయచంద్రారెడ్డి ఎన్నికల అఫడవిట్లోనే పెట్టారు ఆరోజు మీకు కనిపించలేదా ఈయన ఆఫ్రికాలో వ్యాపారాలు చేశాడని మీరు తప్పులు చేసి, తప్పించుకునేందుకు డ్రామాలు చేస్తారా? పోనీ ఇది పక్కనపెడదాం పాలకొల్లులో కల్తీ మద్యం ఎవరిది? ఏలూరులో పట్టుబడ్డ కల్తీమద్యం ఎవరిది? అమలాపురంలో పట్టుబడ్డ కల్తీమద్యం ఎవరిది? చివరకు అనకాపల్లి జిల్లా పరవాడలో పట్టుబడ్డ కల్తీ మద్యం ఎవరిది? అక్కడ టీడీపీ నాయకుడు రత్తలరాముకి ఆఫ్రికాలో సంబంధాలు లేవు కదా? ఆంధ్రాలో ఉన్న మన స్పీకర్ అయ్యన్నపాత్రుడిగారితో కదా సంబంధాలు ఉన్నాయి? మరి వీరు తయారు చేస్తున్న కల్తీమద్యం సంగతి ఏంటి? ఏలూరు జిల్లాకు చెందిన ఒక టీడీపీ నాయకుడు, డజన్లకొద్దీ కేసులున్న నాయకుడు, ఎవర్నిపడితే వారిని తిట్టి, కొట్టే నాయకుడు ఇప్పుడు దారుణంగా కల్తీ మద్యం దందా నడుపుతున్నాడు మరి అతను ఉన్నది ఆంధ్రాలోనే కదా? ఆఫ్రికాతో సంబంధాలు లేకుండానే అతడు ఎలా నడపగులుగుతున్నాడు ప్రభుత్వంలోనే ఉన్న మరొక పేకాట కింగ్, టీడీపీ నాయకుడు రేపల్లె ప్రాంతంలో ఇష్టాను సారం కల్తీమద్యం నడుపుతున్నాడు అతనూ ఆంధ్రాలోనే ఈ దందా చేస్తున్నాడు ఇప్పుడు జరుగుతున్న నేరాలన్నీ కూడా ఆంధ్రాలో జరుగుతున్నాయి. రామోజీరావు కొడుకు కిరణ్, ఆంధ్రజ్యోతి రాధా కృష్ణ చాలా కష్టాలుపడి తిమ్మిని బమ్మిని చేయడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసిది, బెల్టుషాపుల్లో తనిఖీలు చేసిది. పర్మిట్ రూమ్స్ తనిఖీలు చేసేది కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్త కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు అలా ఎందుకు జరగలేదు? కారణం దీనికి గ్యాంగ్ లీడర్ చంద్రబాబునాయుడే చంద్రబాబు ఇలా డైవర్ట్ ఎందుకు చేస్తున్నాడో తెలియనిది కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి నకిలీ యూనిట్లు ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి వాటినుంచి యథేచ్ఛగా లిక్కర్ షాపులకు, బెల్టుషాపులకు సప్లై అవుతోంది ఒక బాటిలోకోసం చేస్తున్న ఖర్చు కేవలం రూ.10లు మాత్రమే కాని వారికి బాటిల్ దగ్గర రూ.90 లు మిగులుతుంది ప్రతి ఏటా చూస్తే వేలాది కోట్ల దందా ఇది పై నుంచి కింది స్థాయి వరకూ పంచుకుంటున్నారు అందుకనే ఈమధ్యకాలంలో 99ల లిక్కర్ను, చీప్ లిక్కర్ను ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం నియంత్రించింది ఉద్దేశ పూర్వకంగా ఆర్డర్లు నియంత్రిస్తున్నారు దీనికి కారణంగా వీటిస్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా వారి మాఫియా సదుపాయం, సౌలభ్యం కల్పించడచమే దీనిపైకూడా సమగ్ర వివరాలతో మరోసారి ప్రజలముందుకు వస్తాం గతంలో ప్రభుత్వ ఆధీనంలో దుకాణాలు ఉండేవి ఫ్యాక్టరీలు తయారీ దగ్గరనుంచి కింద సప్లై వరకూ ప్రతిచోటా చెక్ ఉండేది కల్తీ మద్యాన్ని మధ్యలో చొప్పిచండం అసంభవం ఇవాళ ప్రతి నాలుగైదు బాటిళ్లలో కూడా ఒక కల్తీ మద్యం బాటిల్ ఉంటోంది. అందుకే ప్రజలందరికీ విజ్ఞప్తిచేస్తున్నాం మద్యాన్ని తాగే అలవాటు ఉన్నవారు కాస్త జాగ్రత్తగా చూసుకోండి అటు ఇటూ అయితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది లివర్లు, కిడ్నీలు, ఇట్టే పాడైపోతాయి తస్మాత్ జాగ్రత్త పైగా లిక్కర్ కేసు నిందితుల్లో గతంలోకూడా నేరాలు ఉన్నాయి మీకు అత్యంత సన్నిహితుడైన కట్టా సరేంద్ర నాయుడు ఒక డబుల్ మర్డర్ కేసులో జీవిత శిక్షపడింది చివరకు 2016-17 మధ్య ఇదే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టి మరీ విడుదలచేసింది అలాంటి వ్యక్తులను కల్తీ లిక్కర్ దందాకు వాడుకుంటున్నారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు,ఎంపీటీసీ లు,సర్పంచులు, రాష్ట్ర /జిల్లా/నియోజకవర్గ/పట్టణ /మండల/గ్రామ/కమిటీ సభ్యులు, అనుబంధ విభాగల సభ్యులు,మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజవర్గ పరిధిలో పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే వసంత









**జి.కొండూరు:( అక్టోబర్ 13 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నియోజవర్గ పరిధిలోని పలువురుని పరామర్శించారు .రెడ్డిగూడెం మండలంలో...రెడ్డికుంట గ్రామంలో మైలవరం ఏ.ఎం.సి డైరెక్టర్ చేబ్రోలు రాజు సోదరుని కుమారుడు చేబ్రోలు ప్రసాద్ ను పరామర్శించారు. ఇటీవల చేబ్రోలు ప్రసాద్ రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో అతని కాలికి తీవ్ర గాయం కాగా శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. సోమవారం రెడ్డికుంట గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, చేబ్రోలు ప్రసాదును పరామర్శించి, అతని బాగోగులు తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు .అలాగే రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జానలపాటి వేణుగోపాల్ రెడ్డికి ఇటీవల సతీవియోగం కలిగింది. ఆయన భార్య, రెడ్డిగూడెం- ఒకటి ఎంపీటీసీ సభ్యురాలు జానలపాటి స్వరాజ్యం ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆమె సంస్మరణ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. వేణుగోపాల్ రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే టీడీపీ నాయకులు ముప్పిడి పెద్దనరసింహారెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల ముప్పిడి పెద్దనరసింహారెడ్డి మృతి చెందారు. రెడ్డిగూడెం గ్రామంలో వారి నివాసానికి సోమవారం విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ



**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం జిల్లేడుబుడకల,మాధాపురం, ఓబులాపురం గ్రామాలకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు మరియు ఇదే గ్రామాల్లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానిస్తున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ మరియు దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు

## చందోలు అమ్మవారి ఆలయ పాలకవర్గానికి ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రమాణ స్వీకారం



**బాపట్ల అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలోని శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ముందుగా అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాలకవర్గంలో కలకోట చక్రధర్ రెడ్డి, కె. నాగవేణి, ఎ.వి. పద్మజ, యన్. సముద్రాలు, వెంకటప్పయ్య, ఎ. ఉషారాణి, కె. పట్టాభిరామారావు, కె. అశోక్, కె. శివలీలా, వి. ప్రసాద్, సిహెచ్. రాంబాబు, డి. బాలాజీ రెడ్డి ఉన్నారు. ఈ వేడుకలో మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కనుమూరి సాంబమూర్తి రాజు, వెంకటపతిరాజు, శివాలయం కమిటీ చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు, చెన్నకేశన స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇందూరి సాయి గుప్తా, అలాగే తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా కొనసాగించాలి

**పద్మావతి కంపెనీ టెండర్లో నిబంధనలు సవరించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఏన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 50 సంవత్సరాలు పూర్తిఅయిందనే కారణంతో అక్టోబర్ 1నుండి తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను యదావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆ మేరకు సోమవారం మదనపల్లి సబ్ -కలెక్టర్ కార్యాలయం లో ఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ అక్టోబర్ నుంచి నూతనంగా కాంట్రాక్టు తీసుకున్న పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు 50 సంవత్సరాలు పూర్తిఅయిన వారిని తొలగించాలని ఆదేశించారని ఆసుపత్రిలో సూపర్వైజర్లు పారిశుద్ధ్య కార్మికులను పనికి రావద్దంటూ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు 62 సంవత్సరాలు వరకు సేవలు అందిస్తుంటే, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను 50 సంవత్సరాలు పూర్తయ్యిందనే పేరుతో ఉద్యోగాల నుంచి తొలగించడం తీవ్రంగా ఖండించారు ఇది పూర్తిగా చట్టవిరుద్ధం మరియు కార్మికుల జీవన హక్కుపై దాడి అన్నారు . ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా , నోటీసులు ఇవ్వకుండా పారిశుద్ధ్య కార్మికుల పట్ల వివక్ష చూపుతున్న పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్, మరియు సూపర్వైజర్ల పై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను పనిలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి పార్వతి, లలిత, చోటీమ, అంజమ్మ, కృష్ణవేణి, లలిత, రాజమ్మ, రాజేశ్వరి, అలివేలు, తదితరులు పాల్గొన్నారు

## ఏకతాటిపైకి సుండుపల్లె తెలుగు తమ్ముళ్లు

**తెలుగుదేశం పార్టీలో ఒకటే వర్గం ఒకటే కుటుంబం**

**చమర్తిని ఘనంగా సన్మానించిన సుండుపల్లె తెలుగు తమ్ముళ్లు**



**రాజంపేట అక్టోబర్ 13(ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుండుపల్లె టిడిపి నాయకులు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి దృశ్యాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించిన సుండుపల్లె ముఖ్య నాయకులు మరియు తెలుగు తమ్ముళ్లు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలు విషయాలపై నాయకులకు పలు సూచనలు చేసి పార్టీలో అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ కూటమి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు విద్య, వైద్య, ఉద్యోగాలు, జిఎస్టి తగ్గింపు, రోడ్లు, ఇండ్లు ఇంకా మరెన్నో కార్యక్రమాలను వారికి తెలియజేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సుండుపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నకేశంపల్లె వెటర్నరీ డాక్టర్ లక్ష్మీ నర్సయ్య ను సస్పెండ్ చేయాలి





- డివైఎఫ్ఐ డిమాండ్

**బద్వేల్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం లోని చెన్నకేశ పల్లె వెటర్నరీ డాక్టర్ లక్ష్మీనరసయ్య గత నాలుగు నెలల నుండి ఉదయం పూట ఆసుపత్రికి వచ్చి మధ్యాహ్నానికి ఆసుపత్రికి తాళాలు వేసి వెళ్తున్న డాక్టర్లు మరియు సిబ్బందిని తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని,జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు కడప కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు,అనిమల్ హస్బెండరీ జెడి శ్రీనివాసులు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......డాక్టర్ లక్ష్మీ నర్సయ్య చెన్నకేశం పల్లె లో పశువుల ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తూ సక్రమంగా విధులు నిర్వహించకుండా మధ్యాహ్నం వరకు హాస్పిటల్ నుండి మధ్యాహ్నం నుండి ఆసుపత్రికి తాళాలు వేసి వెళ్లిపోవడం జరుగుతుందన్నారు.గతంలో బి.కోడూరులో పనిచేసిన వెటర్నరీ హాస్పిటల్లో కూడా ఇదే రీతిలో విధులకు సక్రమంగా హాజరు కాకుండా పనిచేశారన్నారు. విధులకు సకాలంలో హాజరు కాకుండా ఉదయం మాత్రమే హాజరవుతున్నారు మధ్యాహ్నం నుండి ఆసుపత్రి మూసి వేస్తారు ఉదయం రావడం హాజరు వేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతున్నది. గ్రామంలో ఆరోగ్య వైద్యం చేయడం కానీ హాస్పిటల్ నందు పశువులకు వైద్యం అందించడం అరుదుగా ఉంటుంది అన్నారు.ప్రజలు అడిగితే నాకు రాజకీయ అండదండలు అధికారుల అండదండలు వారి సహకారాలు మాకు పుష్కలంగా ఉన్నాయి ఎవరు నన్ను ప్రశ్నించలేరు అని చెప్పుకుంటూ ఉన్నారన్నారు. ప్రస్తుతం చెన్నకేశ పల్లెలో డాక్టర్ అయినా లక్ష్మీనరసయ్య ఉదయం రావడం హాజరు మస్టర్ నమోదు చేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతుంది అన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆసుపత్రి మూసి వేయడం జరుగుతుంది అన్నారు. పశువులకు వైద్యం అందక చాలావరకు ఇటీవల గ్రామాలలో వందల సంఖ్యలో గొర్రెలు, మేకలు బర్రెలు చనిపోవడం జరిగింది అక్కడక్కడ గ్రామాలలో చనిపోవడం జరిగింది.డాక్టర్ లక్ష్మీ నర్సయ్య పై ఆ గ్రామస్తులు ఆయన పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకత్వానికి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగినది అని వారన్నారు.చెన్నకేశం పల్లెలో వైద్యం నిమిత్తం ఒక గంట కూడా ఉండదు పశువులు మేకలు, గొర్రెలు హాస్పిటల్కు వ్యాధి నివారణ నిమిత్తం తీసుకువెళ్తే హాస్పిటల్ మూసివేసి ఉంటుంది టీకాలు మందులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు . రైతులు పశువులకు వైద్యం అందక బద్వేల్ పట్టణముకు వెళ్లి టీకాలు మందులు తీసుకొని వైద్యం నిమిత్తం వారే చేసుకోవడం జరుగుతుందన్నారు.డాక్టర్ లక్ష్మీ నర్సయ్య బద్వేల్ లోని తన సొంత హాస్పిటల్ సుమిత్రానగర్ సీఎస్ఐ చర్చికి ఎదురుగా ఉంటూ విధులకు హాజరు కాకుండా వ్యాపారం చేసుకుంటూ ఉంటాడు అన్నారు.విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం కారణంగా గ్రామంలో పశువు వైద్యం అందించక చాలా వరకు చనిపోవడం జరిగింది అన్నారు.పరోక్షంగా మగ జీవాల మరణాలకు కారకుడు లక్ష్మీ నరసయ్య అన్నారు.అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు.ఈయన పశువుల డాక్టర్ అని గ్రామాలలో ఎవరికి తెలియదు అన్నారు.డ్యూటీకి సక్రమంగా రాకుండా ప్రభుత్వం నుండి వేలకు వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్నటువంటి ఈ డాక్టర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే జీవో నెంబర్ 610 ప్రకారం స్థానికులకు పోస్టింగ్స్ ఇవ్వకూడదని ఉంది కానీ ఈ డాక్టర్ అధికారాన్ని అడ్డబెట్టుకొని జిల్లా అధికారులకు వేలకు వేల రూపాయల ముడుపులు చెల్లిస్తూ అక్రమ బదిలీలలో ఇక్కడ రావడం జరిగిందన్న ఆరోపణ ఉంది అన్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు ఈయన పై చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చనిపోయినటువంటి మూగజీవాలకు వారి ద్వారా నష్టపరిహారం చెల్లించాలని అలాగే డాక్టర్ తో పాటు వారి సిబ్బందిని కూడా సస్పెండ్ చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి విజయ్,సహాయ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని లక్ష్మీపాలెం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం

దాతలు సహకరించాలని ఆలయ కమిటీ వారు గ్రామస్తుల వినతి



**బద్వేల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం అనంతరాజపురం (లక్ష్మీ పాలెం) లో గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చాటకొండు సత్య సంజీవ కుమార్ ,బద్వేలు పెద్ద చెరువు నీటి సంఘం మాజీ చైర్మన్ ఒంటె పేరయ్య బద్వేలు పెద్ద చెరువు నీటి సంఘం డైరెక్టర్ గానుగపెంట శ్రీనివాసులు ధర్మకర్తలు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో మీడియా వారితో మాట్లాడుతూ కడప జిల్లాలో పేరు పొందిన దేవస్థానంలలో ఇది కూడా ఒక మహిమా కలిగిన మరియు పురాతనమైన దేవస్థానం దాదాపు 600 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయులకు సామంత రాజుగా ఉండి సిద్ధపటం కోటను కేంద్రంగా చేసుకొని పాలించిన మట్టి అనంతరాజు చే నిర్మించబడినది అని చరిత్ర ద్వారా తెలుస్తుంది అని అన్నారు ఇక్కడ స్వామి వారు మరియు అమ్మవారు చూచుటకు ఎంతో వైభవంగా మరియు ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు అయితే కాలక్రమంగా ఈ దేవస్థానం యొక్క రథం, పుష్పరణి(కోనేరు), బృందావనం (పూల తోట) వంటగది, యాగశాల మరియు గోశాల మొదలగు కట్టడములన్ని శిలావస్థకు చేరుకున్నామని అన్నారు మరియు ముఖ్యముగా ఇక్కడ సరిమైన ఆర్థిక వనరులు, ఆదాయ వనరులు లేక దేవస్థానం అభివృద్ధి జరగడం లేదు, ఇక్కడ ప్రతి సంవత్సరం ఫాల్గుణమాసములో బహుళ ద్వాదశి రోజున రథోత్సవం జరుగును. కానీ రథం శిలావస్థకు చేరుకొని గత నాలుగు సంవత్సరాల గా తిప్పుటకు వీలు లేని స్థితికి చేరుతుందని వారు తెలిపారు కావున ఇప్పుడు నూతనంగా ఏర్పడిన వంటి కార్యనిర్వాహకవర్గము, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు నూతన రథము నిర్మించుటకు ప్రణాళిక రూపొందించి దాదాపు కోటి 20 లక్షలు రూపాయల అంచనా వ్యయంతో నూతన రథం నిర్మించుటకు నిర్ణయించుకొని పనులు ప్రారంభించినారు కానీ నిధుల కొరతతో పనులు నిదానంగా సాగుతున్నావని వారు తెలిపారు మరియు దేవస్థానంలోని పుష్పరణి, ఉద్యానవనము వంటశాల యాగశాల గోశాల మరియు కళ్యాణ మండపము మొదలగునవి అన్నియు నూతనంగా నిర్మాణం చేయుటకు ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు ఇందుకుగాను దాదాపు మొత్తం మూడు కోట్ల రూపాయల అవసరం ఉంటుందని వారు తెలిపారు కావున భక్తదాలు అందరూ విరివిగా విరాళములు ఇచ్చి దేవస్థాన అభివృద్ధిలో పాలు పంచుకొని ఆదేవదేవుని కృపకు పాత్రులగుదురని కోరడమైనది ఈ కార్యక్రమంలోశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చాటకొండు సత్య సంజీవ్ కుమార్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కర్ణ మడకల బినా మాఘం కిషోర్ కుమార్ ,మజ్జారి సుబ్బరాయుడు ఆనగొంది ఓబులేష్, సంపతి వెంకటసుబ్బయ్య, నల్లి నరసింహులు, నాగయ్య, వెంకటసుబ్బయ్య, ఒంటె చిన్న పీరయ్య ,మెంటా ప్రసన్నకుమార్, చెవుల ప్రసాద్, దేవస్థానం మాజీ చైర్మన్ మాఘం శేషయ్య ,చెవుల జయప్రసాద్, నాగయ్య చంటి విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, మాకం సత్యనారాయణ, అనంతరాజుపురం గ్రామ పంచాయతీ నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఒంటె శ్రీనివా పేరయ్య ప్రస్తుత నీటి సంఘం డైరెక్టర్ గానుపెంట శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు లక్ష్మీ పాలెం గ్రామ ప్రజలు హిందూ బంధువులు ప్రసన్న వెంకటేశ్వర స్వామి స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుడేరు సిఐ రాజు పై చర్యలు చేపట్టి సస్పెండ్ చేయాలని అనంతపురం జిల్లా ఎస్పీ కి వినతిపత్రం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న రాజు పై విచారణ చేపట్టి చర్యలు చర్యలు తీసుకోవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి,యువనేత ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యం లో అనంతపురం మున్సిపల్ ఆఫీస్ నుండి ఎస్పీ ఆఫీసు వరకు ఉరవకొండ నియోజకవర్గం ఐదు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ భారీగా ర్యాలీగా వెళ్లి అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట బైఠాయించి ఎస్పీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మా పార్టీ ప్రజా ప్రతినిధులులపై ఇష్టానుసారం ప్రవర్తిస్తూ టీడీపీ పార్టీ కి తొత్తు గా మారిన సీఐ రాజు కు కోడేరు మండలంలో ఇష్టానుసారంగా గ్రానైట్ తవ్వకం మరియు జూదం మరియు మద్యం షాపులు టీడీపీ నేతలు అరాచకాలు కనిపించలేదా అని మండిపడ్డారు ఈ విషయాన్ని ఐజి,అవసరం అయితే డిజిపి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, ఎంపీపీ నారాయణ రెడ్డి,కన్వీనర్ బై రెడ్డి రామచంద్రా రెడ్డి,దేవేంద్ర, కేశన్న, వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, రాంమోహన్, కాదధరకుంత రమచంద్ర, బయప రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, నాగరాజు, నీలకంఠ రెడ్డి, వడ్డే సాయి కుమార్, బండారు శ్రీనివాసులు, ఎర్రిస్వామి ,పెన్నోబులేసు, బాలకృష్ణ,సత్తి, రామాంజనేయులు, మారా పెద్ద ఎర్రిస్వామి, హరిజన ధనుంజయ, ఐదు మండలాల ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లంకొండు సాయి సుదర్శన్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధాశ్రమంలో టిఫిన్ ఏర్పాటు.....

అనాథ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో వృద్ధుల మధ్యలో కేక్ కటింగ్ ........



**చాగలమర్రి , అక్టోబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం నగళ్ళపాడు గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు పుట్టినరోజు వేడుకలు అత్యంత అద్భుతంగా జరుపుకున్నారు. వల్లంకొండు సాయి సుదర్శన్ రావు వృద్ధుల మధ్యలో కేక్ కట్ చేసి టిఫిన్ ఏర్పాటు చేసి తన ఆనందాన్ని వృద్ధులతో గడిపారు. వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మాట్లాడుతూ నేను దాదాపుగా 5 సంవత్సరాల నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాలు నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో చేస్తున్నాను అని తెలిపారు.ఎంతో మందికి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించామన్నారు.ఇప్పటికీ కూడా ఎక్కడైనా చుట్టూ పక్కల గ్రామాల్లో , చాగలమర్రి పట్టణంలో బోజనాలు మిగిలితే లేని వారికి అన్నం పెడుతుంటాను.ఇలాంటి కార్యక్రమములు చేయడం వల్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను.ఈరోజు నాకు చాగలమర్రి పట్టణ ప్రజలు , గ్రామ ప్రజలు , మండల ప్రజలు , ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్స్ , ఫేస్బుక్ ఫాలోవర్స్ , వాట్సప్ లలో నాకు బర్డే విశేష్ తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో వల్లంకొండు సాయి సుదర్శన్ , వృద్ధులు , కాశీనాథ్ పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పశువుల కొట్టం దగ్ధం.



**రుద్రవరం అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** గేదెలు ఆవులు మేకలు లకు తీవ్ర గాయాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించి పశువుల కొట్టం దగ్ధం కాగా పశు వులకు తీవ్ర గాయాలైన సంఘటన రుద్రవరం మండలం పేరూరు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితుడు గ్రామస్తులు అందించిన సమాచార ప్రకారం గ్రామానికి చెందిన తప్పేట నాగ శేషు అనే రైతుకు సంబంధించిన పశువుల కొట్టం సోమవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంవల్ల అగ్ని ప్రమాదం గమనించిన బాధితుడు నాగ శేషు వెంటనే స్పందించి పశువులను బయటికి తీసుకు వచ్చారన్నారు. ఈ ప్రమాదంలో 1 ఆవు, 2 గేదలు, 2 దూడలు, 4 లే గదూడలు, 3 మేకలు మేక పిల్లలు ప్రమాదానికి గురి అయ్యాయన్నారు. ఇందులో 3 పెద్ద గేదెలు మాత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాయన్నారు. సమాచారం తెలిసిన వెంటనే మండల పశువైద్యాధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించారని బాధితుడు మరియు గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ప్రధాని మోడీ సభలను బ్రాహ్మణ బంధువులు విజయవంతం చేయండి.



**ఆళ్లగడ్డ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులుకె. పి. వి. సుబ్బారావు.... కర్నూల్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ సభను ఉమ్మడి కర్నూల్ జిల్లా బ్రాహ్మణ బ్రాహ్మణులు విజయ వంతం చేయండి అని బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు.ఆయన సోమవారం నాడు ఆళ్లగడ్డ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,ఈ నెల 16 న కర్నూల్ జిల్లాకు ప్రధాని మోడీ వస్తున్నందున ఏర్పాటు చేసిన సభలో ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని బ్రాహ్మణ బంధువులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ కామాక్ష్యాంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం.



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుచానూరు సమీపంలో గల యోగి మల్లవరంలో వెలసి ఉన్న మహిమాన్వితమైన శ్రీ కామాక్ష్యాంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయానికి నూతన పాలక మండలిని ప్రభుత్వం నియమించిన విషయం విధితమే.ఈ క్రమంలో ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు సోమవారం స్థానిక టిడిపి నాయకులతో ఘనంగా నిర్వహించారు. ప్రమాణస్వీకారోత్సవంలో భాగంగా నూతన పాలక మండలి ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకోగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ ఘనంగా స్వాగతం పలికారు. పరాసరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నూతన పాలకమండలి కొలువు తీరింది ఈ పాలకమండలిలో చైర్మన్ గా ఏం.నీలకంఠం,వైస్ చైర్మన్ గా సురేష్ అలాగే పరిమళ,శంకర్ రెడ్డి,సంతోష్ కుమార్,సీతమ్మ, సుభాషిణి,తులసి,ఎల్లప్ప బోర్డు సభ్యులుగ కొలువు దీరారు.కాగా శ్రీ కామాక్ష్యాంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయ పాలకమండలికి తుడా చైర్మన్ ,టీటీడీ ఎక్స్ అఫీషియో డాలర్స్ దివాకర్ రెడ్డి,టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి టిడిపి తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి,సింగల్ విండో ప్రెసిడెంట్ మధు, టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, సాయి రాయల్, హరే రామ్, జీవన్ కుమార్, శేషాద్రి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# నకిలీ మద్యాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ






**బద్వేల్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో నకిలీ బ్రాండ్ కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గార్లు నాయకత్వం వహించారు. మహిళా నాయకులు, పార్టీ నేతలు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ మద్యం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ నిరసన ర్యాలీ సిద్దవటం రోడ్డు ఎన్జీవో కాలనీ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై ఎక్సైజ్ కార్యాలయం వరకు ఉత్సాహంగా కొనసాగింది. అనంతరం ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే సుధమ్మ గార్లు వినతిపత్రం అందజేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నకిలీ ఎన్ బ్రాండ్ మద్యం సీసాలను పగలగొట్టి పార్టీ మహిళా విభాగం, కార్యకర్తలు నిరసన తెలిపారు. “కల్తీ మద్యం అరికట్టాలి”, “నారా వారి సారా అరికట్టాలి”, “కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్” అంటూ నినాదాలతో కార్యాలయం పరిసరాలు మార్మోగాయి. కల్తీ మద్యం తయారీ, పంపిణీలో పాలుపంచుకున్న కూటమి ప్రభుత్వ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే సుధా గార్లు మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు గారు మద్యం బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నకిలీ లిక్కర్ వ్యవహారంలో కూడా రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా ములకల చెరువు లో టీడీపీ నాయకులే నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి సప్లై చేసిన ఘటన, ఈ అక్రమాలకు సాక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, లిక్కర్ సిండికేట్లు, బెల్టు షాపులు, అక్రమ మద్యం తయారీదారుల ద్వారా పెద్ద ఎత్తున అక్రమ సంపాదన జరుగుతోందని, వీటిని టీడీపీ నాయకులే నడిపిస్తున్నారని వారు ఆరోపించారు .ప్రభుత్వ మద్యం షాపులను ఉద్దేశ ‾పూర్వకంగా తొలగించి, వాటి స్థానంలో టీడీపీ సిండికేట్లకు అనుమతులు ఇచ్చారని, ఇప్పుడు బెల్టు షాపులు, పర్మిట్ రూములు, ఇల్లీగల్ లిక్కర్ వ్యాపారాలు అన్నీ టీడీపీ నాయకుల ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. వారు తయారు చేసిన కల్తీ మద్యం సీసాలను తమ షాపుల ద్వారా విక్రయించి, దానివల్ల వచ్చిన డబ్బును పంచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి నకిలీ మద్యం అని వార్తలు రావడం భయానకమని వారు అన్నారు. లిక్కర్ వ్యవహారంలో కూటమి ప్రభుత్వ వ్యవస్థీకృత నేరాల కారణంగా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, అదే సమయంలో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం దోచుకుంటున్నారని అన్నారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా వచ్చిన ఎక్సైజ్ ఆదాయం ?6,782.21 కోట్లు కాగా, 202526లో అదే కాలంలో ?6,992.77 కోట్లకే పరిమితమైందని, కేవలం 3.10% వృద్ధి మాత్రమే నమోదు కావడం దీనికి నిదర్శనమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఘటనలు ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు ఇప్పుడు రాయలసీమలో కూడా పెరుగుతున్నాయని అయితే విచారణలు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. ఈ అక్రమాల వెనుక ఉన్న వారు టీడీపీ బినామీలేనని ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం ఏ విధంగానూ సమర్థనీయం కాదని గోవిందరెడ్డి గ0సుధమ్మ గార్లు స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వారు కొన్ని ముఖ్యమైన డిమాండ్లు ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైన్‌షాపులు, బార్‌లు, బెల్టు షాపులు, పర్మిట్ రూముల్లో ఎక్సైజ్ శాఖ విస్తృత తనిఖీలు చేపట్టాలని, ఇందులో ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరగాలనీ, నకిలీ మద్యం వల్ల మరణించిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించాలనీ కోరారు. వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అక్రమాలను గుర్తించి, అనర్హులను తొలగించాలని, మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్వహించాలనీ సూచించారు. అలాగే మద్యం విక్రయ వేళలను తగ్గించి, బడి, గుడి, పబ్లిక్ ప్లేసుల సమీపంలో ఉన్న బార్‌లు, వైన్ షాపులు, లిక్కర్ లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా మరియు నియోజకవర్గం అనుబంధ విభాగాల మహిళా నాయకులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, ఏడు మండలాల పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నకిలీ మద్యానికి వ్యతిరేకంగా ప్రొద్దుటూరు లో నిరసన



ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13 రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నకిలీ మద్యానికి వ్యతిరేకంగా సోమవారం తలపెట్టిన శాంతియుత నిరసన ప్రొద్దుటూరు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సాగింది. ర్యాలీలో వేలాదిగా మహిళలు తరలివచ్చారు. నకిలీ మద్యం కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుని అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. ప్రభుత్వం పాడెకట్టి మోసిన వైసీపీ నాయకులు. ప్రొద్దుటూరు పట్టణం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ పార్క్ నుంచి , జమ్మలమడుగు రోడ్డులోని ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఎక్సైజ్ సిఐ సురేంద్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కల్తీ మద్యం తాండవం చేస్తోంది. త్రాగితే అనారోగ్యం లేదా మరణం. పేద, మద్య తరగతి వారు త్రాగే తక్కువ ధర మద్యమే అధిక శాతం మొలకల చెరువులో నకిలీ తయారైంది. కూటమి ప్రభుత్వం కేవలం ప్రజల నుండి ఆదాయాన్ని ఆశిస్తుందే తప్పా ప్రజల ప్రాణాలను గురించి ఆలోచించడం లేదు. నాణ్యమైన మద్యం అందించి, సంక్షేమ పథకాలను అందిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం. ప్రజలు ప్రస్తుతం సంక్షేమ పథకాల గురించి కాకుండా కేవలం నకిలీ మద్యం అందించి తమ భర్తల, కుమారుల ప్రాణాలు బలిగొనరాదని కోరుకుంటున్నారు. నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డిని, స్పిరిట్ సప్లై చేసిన బాలాజీ ని అరెస్టు చేయాలి. ఈ విషయంలో సిబిఐ తో సమగ్ర విచారణ జరపాలని. ఏపిలో బెల్ట్ షాపులు, పర్మిట్ రూం లు రద్దు చేయాలి. నకిలీ మద్యం ద్వారా మరణించిన వారికి ఆర్థిక సహాయం చేయాలి.

# భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నేతలు

అనాగరిక దాడిపై సమగ్ర దర్యాప్తుకు డిమాండ్




**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయి పై ఇటీవల జరిగిన దాడిని తిరుపతి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తిపై, రాజ్యాంగంపై జరిగిన అనాగరిక చర్యగా అభివర్ణించారు. 2025 అక్టోబర్ 7వ తేదీన సుప్రీంకోర్టులో న్యాయవాదుల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి సీజేఐ బెంచ్ మీదకు షూ విసిరి దాడికి పాల్పడటం యావత్ భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ముఖ్యంగా దళిత, పీడిత వర్గాల ప్రజలు ఈ సంఘటనపై తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు. దళిత వర్గానికి చెందిన జస్టిస్ బి.ఆర్. గవాయి అత్యున్నత పదవిలో ఉండటాన్ని జీర్ణించుకోలేని ఆధిపత్య శక్తులు అహంభావంతో ఈ దాడికి తెగబడ్డారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, దాడికి పాల్పడ్డ వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అంతేకాక, ఈ దాడి వెనుక దాగి ఉన్న శక్తులను గుర్తించి, వారికి కఠిన శిక్షలు పడేలా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈ విచారణ కోసం సుప్రీంకోర్టులో అనుభవం, ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ సీనియర్ న్యాయమూర్తులను నియమించాలని వినతి చేశారు. భవిష్యత్తులో ఉన్నత న్యాయవ్యవస్థల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నేతలు మాసారపు గోపి, కారుమంచి మధు, దాసు మాదిగ ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు.

## బహులాష్టమి సందర్భంగా కాలబైరవ స్వామికి విశేష పూజలు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** మంగళవారం14 వ తేదీ బహుళ అష్టమి సందర్భంగా ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు గ్రామంలో వెలసిన కాలభైరవ స్వామికి మరియు కాళికామాత అమ్మవారికి ఉదయం నుండి భక్తులు చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ జరుగును తీర్థప్రసాదాలు మరియు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ జరుగునని ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శ్రీరామ దండు భజన సంఘం వారిచే (పుల్లయ్య) భజన నిర్వహించబడుతుందని చిన్న కందుకూరు గ్రామ మరియు దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది.

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ చైర్మన్ ఏ. రామి రెడ్డిని ఘనంగా సన్మానించిన గుంతకల్లు న్యాయవాదులు



**గుంతకల్లు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు వున్న గుంతకల్లు బార్ అసోసియేషన్ సభ్యులును కలవడానికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టి వైస్ చైర్మన్ ఏ. రామిరెడ్డి బార్ అసోసియేషన్ కార్యాలయా నికి విచ్చేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జయరాం సభ్యులు సాదరంగా ఆహ్వానించారు.అనంతరం న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసుకొని న్యాయవాదులు ఎదుర్కొన్న సమస్యలు స్టేట్ బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలు న్యాయవాదులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి,భాస్కర్ గౌడ్, రజాఫ్ వలి,చెన్నకేశవులు, యునిస్ అహ్మద్,ఆర్.బడే సాబ్,గోపాల్ కృష్ణ,ప్రతాప్ నాయుడు,జిపి తిమ్మారెడ్డి, చంద్రశేఖర్,తదితర న్యాయవాదులు ఆలూరు రామి రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొని రామ్ రెడ్డి కి సంఘీభావం తెలిపారు.

## ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జీఎస్టీ 2. అవగాహన సదస్సులు



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అక్టోబర్ 07 వ తేది నుండి 13 వ తేది వరకు జిఎస్టి 2. – సూపర్ జి.యస్.టి, సూపర్ సేవింగ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. గురుమూర్తి రెడ్డి గారు మాట్లాడుతూ, జిఎస్టి 2. యొక్క ప్రయోజనాలు విద్యార్థులకు మరియు ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామని తెలియచేశారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరియు వకృత్వ పోటీలు నిర్వహించగా, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులకు 2. యొక్క ప్రయోజనాలు మరింతగా తెలియచేయాలనే ఉద్దేశ్యంతో జి.యస్.టి అసిస్టెంట్ కమీషనర్ గారిని మరియు మునిసిపల్ కమీషనర్ గారిని కూడా ఆహ్వానించి, వారిచే ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించామని ప్రిన్సిపాల్ తెలియచేశారు. అంతేకాకుండా ప్రతి తరగతిలో అధ్యాపకులు కూడా జీఎస్టీ 2. ప్రయోజనాలు మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిఎస్టి 2. కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక కమిటీని వేసి, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ గారి సూచనల ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. కమిటీ కన్వీనర్ గా మంజునాథ్, సభ్యులుగా మురళీ కృష్ణ, నరేంద్ర మరియు శ్రీమతి స్వాతి అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. ఈ అవగాహనా కార్యక్రమంలో అందరు అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, అన్ని కార్యక్రమాలను జరిపించినందుకు ప్రిన్సిపాల్ అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## రాచమల్లు వాయిస్ ఫర్ సేల్

– ఉక్కు ప్రవీణ్




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** ఆర్థిక ఇబ్బందులు ఉంటే కొందరు శరీరాన్ని , ఆస్తులను , తాళిబొట్లను అమ్ముకుంటారు. కానీ రాచమల్లు వాయిస్ ను అమ్ముకొని బేరాలు కుదుర్చు కుంటున్నాడు. క్రికెట్ బెట్టింగ్ , గ్యాంబ్లింగ్ భూముల అమ్ముకొని వేలకోట్లు సంపాదించావే, మహర్షి స్కూల్ పై ఫిల్ వేస్తానని వాయిస్ ఇచ్చి నారాయణరెడ్డి తో చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్న రాచమల్లు, డి ఎ డబ్ల్యూ కాలేజీ పై కూడా పిల్ వేయమని చెప్పా , దానికి సమాధానం లేదు. ఎగ్జిబిషన్లో టికెట్ ధరలు ఎక్కువ అమ్ముతుంటే ప్రవీణ్ ఏం చెయ్యాలి. చైర్మన్ , వైస్ చైర్మన్లు రాజీనామా చేయండి. ప్రజల కోసం ఆనాడు పోషించిన ప్రతిపక్ష పాత్ర నేను పోషించా! అధికారంలో ఉన్న చైర్మన్ , వైస్ చైర్మన్ లైన్ బంగారు రెడ్డి , ఆయిల్ మిల్కాజా , మీ కౌన్సిలర్లు , మీ బావ ఎందుకు ఎగ్జిబిషన్ దగ్గరకు వచ్చి నిలబెట్టలేదు? ఇప్పటికైనా ఒప్పుకో బంగారు రెడ్డి , ప్రవీణ్ ప్రతిపక్ష పాత్ర ఆ స్టాండర్డ్స్ మాకు లేవని, మరోసారి అడ్డ పేరు పెట్టి మాట్లాడితే బంగారు రెడ్డికి నేను పెట్టే అడ్డ పేర్లతో ఇంటి నుంచి బయటికి రాలేవు , నీ చెంచాలకు చెబుతున్న! ఇదే ఫైనల్ వార్నింగ్ బావా బావమరుదులకు. అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# పౌరులు స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించాలి





– తిరుచానూరులో ఘనంగా ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** భారతదేశం స్వదేశీ నినాదంతో ముందుకు సాగినట్లయితే మన దేశంలో నూతన పరిశ్రమలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక తిరుచానూరులోని ముక్కముక్క ఫంక్షన్ హాల్ నందు భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమాన్ని సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, ఆత్మ నిర్భర్ భారత్ కోస్తా జిల్లాల కన్వీనర్ అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ ఇతర పార్టీల మాదిరిగా ఎన్నికలకు మాత్రమే పరిమితమయ్యే పార్టీ కాదు. దేశ హితాన్ని ప్రధానంగా భావించి, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు పార్టీ కృషి చేస్తోందని అన్నారు. – ఒక దేశం ఎంత తక్కువగా ఇతర దేశాలపై ఆధారపడితే అది అంత స్వతంత్రంగా వ్యవహరించగలుగుతుందన్నారు. స్వదేశీ నిర్ణయం భారతదేశంలో ఒక తయారీ కేంద్రంగా ఒక బలమైన శక్తిగా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. – ఇది కేవలం మన దేశ ఉత్పత్తులను ప్రోత్సహించడం మాత్రమే కాదు మన దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసే ఒక ఆర్థిక దౌత్యపర్యమైన ప్రస్థానానికి నాంది పలుకుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ.. ... అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా విజయవాడ కేంద్రంగా ఖాదీ సంత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ హాజరయ్యారని, స్వదేశీ వస్తువుల వినియోగానికి మద్దతు ఇవ్వాలని ప్రమాణం చేయించడం జరిగిందని గుర్తు చేశారు. భారతదేశంపై విమర్శలు చేసే కొంతమంది విదేశీ నాయకులు, సంస్థలు స్వదేశీ ఉత్పత్తుల శక్తి చూసి తాము తప్పు చేస్తున్నామనే విషయాన్ని గ్రహించేలా చర్యలు కొనసాగించాలని అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ కోస్తా జిల్లాల కన్వీనర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రాజు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు స్వదేశీ ఉత్పత్తుల వాడకం పెంపొందించాలనే సంకల్పంతో సెప్టెంబర్ 25 నుండి డిసెంబర్ 25 వరకు 90 రోజులు పాటు దేశవ్యాప్తంగా ఆత్మ నిర్భర్ భారత్ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. బీజేపీ శ్రేణులు గ్రామస్థాయి నుండి దేశస్థాయి వరకు ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రంగుల గోపి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు బీడీ బాలాజీ, నరేష్, మునికృష్ణ, ఆత్మనిర్భర భారత్ కన్వీనర్లు నాదముని, యువమోర్చా నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# కసాపురం ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఆరోజు మాట ఇచ్చాం ఈరోజు ఆ దిశగా గొప్పగా అడుగులు వేశాం

:ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** కసాపురం నెట్టికంటి శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఆరోజు ఎన్నికల సమయంలో మాట ఇచ్చాం ఈరోజు ఆ దిశగా గొప్పగా అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సోమవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం ఏర్పాటు చేసిన ఆలయ అభివృద్ధి ప్లానింగ్ గురించి విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఆ రోజున ఎన్నికల సమయంలో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ మును అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చాము ఈరోజు అందుకు అనుగుణంగా గొప్పగా ఆలయ అభివృద్ధి పనులు మొదలుపెట్టామని, ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు మరియు భక్తాదులు అందించిన సహకారం మరిచి పోలేమని దేవాలయం ముందర ఉన్న షాపులను తొలగిస్తామని చెప్పినప్పుడు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించారని ఈ సందర్భంగా కసాపురం గ్రామ ప్రజలను కొనియాడారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమా లలో భాగంగా 27 రకాల అభివృద్ధి పనులను చేపట్టా మని ఆలయం నందు మాడ వీధులను కూడా ఏర్పాటు చేస్తున్నామని కచ్చితంగా ఎంతో గొప్పగా కసాపురం దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని ఈనెల 29,30, 31 తేదీలలో బ్రహ్మాండంగా ప్రధాన కలశ పూజ కూడా నిర్వహిస్తా మని గ్రామ ప్రజలు మరియు ఆడపడుచులు పెద్ద ఎత్తున కలశ పూజలో పాల్గొనాలని తెలిపారు.అలాగే ఆలయంకు రంగులు మరియు లైట్లు కూడా అమరుస్తున్నామని తమ హయాంలో దేవాలయ అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తా మని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు.అనంతరం రాజగోపురముల శిఖర ప్రతిష్ట మహోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో కసాపురం గ్రామ ప్రజలు మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 138 జీవో ప్రకారం జీతాలు చెల్లించాలి



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘమైన మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ లు హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 138వ నెంబర్ జీవో ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు కానీ అలాగే సెక్యూరిటీ కార్మికుల కు నెలకు 18,600 రూపాయల వేతనం చెల్లించాలని అందులో ఈఎస్ఐ పిఎఫ్ ఫోను ప్రతి కార్మికునికి 16 వేల రూపాయల వేతనం ఇవ్వాల్సి ఉండగా పదివేలు 11 వేల రూపాయలతో అరాకొర జీతాలతో కార్మికులను దోపిడీ చేస్తున్నారని అలాగే సూపర్వైజర్లకు 21600 అందులో ఈఎస్ఐ పిఎఫ్ ఫోను ప్రతి కార్మికునికి 18600 వేతనం ఇవ్వాల్సి ఉండగా పదివేలు 11 వేల రూపాయలతో అరాకొర జీతాలతో కార్మికులను దోపిడీ చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ గత కొంతకాలంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తున్నదని వారు అన్నారు అలాగే గతంలో కాంట్రాక్టును నిర్వహించిన ఏ వన్ కాంట్రాక్టర్ కార్మికులను నిలువు దోపిడీ చేసి కార్మికుల వద్ద నుండి ఈఎస్ఐపిఎఫ్ డబ్బులు జమ చేయకుండా కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఇప్పటికి కార్మికులకు చెల్లించవలసిన పాత బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అలాగే పద్మావతి కాంట్రాక్టర్ కూడా కార్మికులకు 138వ జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని అలాగే ఖాళీలను భర్తీ చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యంతో కూడిన జీతాలు చెల్లించాలని డి.ఎం.హెచ్.ఓ గారి సంతకంతో అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అలాగే కార్మికులు రెస్ట్ తీసుకోవడానికి రెస్ట్ గదిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు ఇంకా ఈ మహా ధర్నాలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రలు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అని కాంట్రాక్టర్లు కార్మిక దోపిడీఏ ప్రథమ కర్తవ్యం గా భావించి కార్మిక దోపిడీ ని కార్మికుల కనీస సౌకర్యాలు కూడా ఇవ్వటం లేదని గతంలో కూడా జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రయత్నం చేసిన అది అమలు జరగలేదని అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన కాంట్రాక్టర్ ద్వారా అయినా జీవో ప్రకారం జీతాలు సాధించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని కూటమి ప్రభుత్వం అయినా కార్మికుల దోపిడీని అరికట్టడం కోసం కాంట్రాక్టర్లను నిరోధించాలని కార్మికులకు న్యాయం జరగాలని వారు అన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ గారికి నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐసీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్ నగర ఆఫీస్ బేరర్స్ వెంకటేష్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మరియు నాయకులు కిషోర్ వరలక్ష్మి పద్మ నాగభూషణం సుశీల సులోచన సునీల్ వనజ పార్వతి తదితరులు పాల్గొన్నారు

## కడపలో “సూపర్ జిఎస్టి సూపర్ పొదుపు” కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలలో భాగంగా, “సూపర్ జిఎస్టి సూపర్ పొదుపు” కార్యక్రమం కడప నగరంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుంచి పాత వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రబోధ ర్యాలీ చేపట్టబడింది. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొని, ప్రజలకు జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు మరియు సూపర్ పొదుపు లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి సుంకర శ్రీనివాస,నగర కమిషనర్ మనోజ్ కూమర్ రెడ్డి, సుమతి, జాయింట్ కమీషనర్ అఫ్ జీఎస్టీ ( స్టేట్ టాక్స్), నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్,టిడిపి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర?మాన్ని ఉత్సాహభరితంగా విజయవంతం చేశారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ మరియు పెన్నా నది బ్రిడ్జి మధ్యలో ఒక గుర్తు తెలియని వయసు సుమారు 50 నుండి 55 సంవత్సరములు కలిగి ఉన్న మగ వ్యక్తి నంద్యాల రేణిగుంట్ల డెమో ట్రైన్ కిందపడి ఈ దినం ఉదయం 8:30 గంటలకు చనిపోవడం జరిగినది. మృతుని యొక్క తల పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉండినది. ఆచూకీ తెలిసిన యెడల ఎర్రగుంట్ల రైల్వే పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ 9700675792 గారికి తెలపవలెను

## అత్యవసర వైద్య ప్రక్రియ సి.పి.ఆర్.......

సిపిఆర్ గురించి వివరిస్తున్న సిహెచ్ఓ........



**చాగలమర్రి, అక్టోబర్ 13 ( ప్రజా జ్యోతి న్యూస్ )** ఉన్నపాటున , అకస్మాత్తుగా శ్వాస, గుండె కొట్టుకోవడం ఆగిపోయిన వ్యక్తికి చేసే అత్యవసర వైద్య ప్రక్రియ సిపిఆర్ అని , ఈ ప్రక్రియ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేంద్రబాబు అన్నారు. నంద్యాల జిల్లా చాగలమర్రిలో సోమవారం మండల కేంద్రంలోని 3 వ సచివాలయ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు సిపిఆర్ గురించి సిహెచ్ఓ వివరించారు. సిపిఆర్ ఎప్పుడు చేయాలి, ఎలా చేయాలి అనే విషయంపై డెమో దృశ్య రూపంలో టీవీ ద్వారా చూపించారు. అనంతరం పిల్లలలో సిపిఆర్ మీద నైపుణ్యం పెంపొందించు కోవడానికి పోటీ పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు ప్రధానోపాధ్యాయుడు జీవయ్య, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు సిహెచ్ గార్లెట్ , ఆశ వర్కర్లు సరళ, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 పై అవగాహన ర్యాలీ

– జీఎస్టీ రేట్ల తగ్గింపుతో సామాన్యులకు మేలు

– ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు

– పేదల శ్రేయస్సు కొరకు ఆలోచించే ప్రభుత్వం కూటమి : టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా సామాన్యులకు ఊరట లభించనున్నదని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ జంక్షన్ , మహారాజా మార్కెట్ తో పలు వీధులలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జీఎస్టీ 2.0 పై అవగాహన కల్పించారు. అనంతరం జూనియర్ కళాశాల ఉపాధ్యాయులతో మండల పరిషత్ కార్యాలయంలో నూతన జీఎస్టీ విధానం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకామర్స్ కార్యకలాపాలకు , గిగ్ వర్కర్లకు కూటమి ప్రభుత్వం జీఎస్టీ 2.0 తో మంచి బహుమతి అందించిందన్నారు. నూతన జీఎస్టీ రేట్ల తగ్గింపుతో సామాన్య , మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతగానో ఊరట లభిస్తుందన్నారు. జీఎస్టీ ను నాలుగు స్లాబ్ ల నుండి రెండు స్లాబ్ లకు పరిమితం చేయడం జరిగిందన్నారు. దీంతో వ్యాపారాలకు చాలా సహాయకరంగా ఉంటుందన్నారు.భవన నిర్మాణ రంగంలో ఖర్చులు తగ్గడం వల్ల కాంట్రాక్టర్లు , బిల్డర్లు లబ్ధి పొందుతారని తద్వారా కార్మికులకు మరింత పని అవకాశాలు కలుగుతాయన్నారు . అన్ని వర్గాల ప్రజలకు ఇంత ఎంతగానో ఉపయోగకరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజా శ్రేయస్సు కొరకు ఆలోచిస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినపోయినప్పటికీ ప్రజా ప్రయోజనాల కోసం ఆలోచించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 ప్రతీ పౌరునికి ఎంతో ప్రయోజనకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ , పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు , టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు ,ఏపి యంలు గురుగుబెల్లి శ్యామల రావు , ఆర్ రామమూర్తి , సచివాలయం సిబ్బంది , ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది ,జూనియర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖ

**అక్టోబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జాయింట్ కమిషనర్ (ఎస్.టి), నెల్లూరు కార్యాలయం. 13.10.2025న, ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ నెల్లూరు మరియు ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ , నెల్లూరు డివిజన్ సంయుక్త ఆధ్వర్యంలో గిగ్/ప్లాట్‌ఫారమ్ కార్మికులతో ద్విచక్ర వాహన ర్యాలీని నెల్లూరు పట్టణంలో బోస్ బొమ్మ సర్కిల్ నుండి వీ.ఆర్.సి సెంటర్ వరకు నిర్వహించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ ర్యాలీని "సూపర్ జీఎస్టీ మరియు సూపర్ సేవింగ్స్' 'కార్యక్రమం కింద ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీని స్టేట్ టాక్సెస్ జాయింట్ కమిషనర్, నెల్లూరు డివిజన్, శ్రీ. వై. కిరణ్ కుమార్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, నెల్లూరు, శ్రీ. విజయ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు జాయింట్ కమిషనర్ శ్రీ. వై. కిరణ్ కుమార్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా, ద్విచక్ర వాహనాలపై పన్ను రేటును 28% నుండి 18%కి తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఈ తగ్గింపు కారణంగా వాహనం కొనుగోలు వ్యయం, ఈ.ఎం.ఐలు మరియు నిర్వహణ భారం గణనీయంగా తగ్గి, ఉద్యోగావకాశాల కోసం, ముఖ్యంగా డెలివరీ ఏజెంట్లకు, ప్రయాణ సౌలభ్యం మెరుగుపడిందని వివరించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీ. చి. విజయ కుమార్ రెడ్డి కూడా ర్యాలీని ఉద్దేశించి జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ శ్రీ కె. గౌస్ పీరా మరియు శ్రీ . గోపీచంద్, వాణిజ్య పన్నుల శాఖలోని ఇతర అధికారులు మరియు సిబ్బంది, అలాగే అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీ షేక్ గౌస్ మరియు నెల్లూరు జిల్లాకు చెందిన ఇతర కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.జాయింట్ కమిషనర్ (ఎస్.టి), నెల్లూరు డివిజన్, నెల్లూరు.



# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

**అక్టోబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చినతరువాత ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేందుకు 3-ఫేస్ మరియు 24 గంటల కరెంటు కోసం 9,139 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రమంతటా కూడా కరెంటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. నెల్లూరు రూరల్ లో 97% పనులు పూర్తిచేశాం. మరో 10 రోజుల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయబోతున్నా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో వివిధ రంగాలలో కోట్లాదిమంది ప్రజలకు మేలుచేసే అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. కోట్లాదిమంది ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో 18 గ్రామాలు, 3 డివిజన్లలో 28వేల కుటుంబాలకు షుమారు 80వేల మంది ప్రజలకు కరెంటు కష్టాలు తీర్చే అభివృద్ధి పనులు అతి త్వరలో పూర్తికాబోతున్నాయి. ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 'చంద్రన్న విద్యుత్ వెలుగులు' పేరుతో అతి త్వరలో ప్రజలకు అంకితం ఇవ్వబోతున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువనేత నారా లోకేష్ గారు, భారత ప్రధాని నరేంద్రమోడీ గారి ఆశీస్సులతో చేపట్టిన ఈ బృహత్తర-మహోత్తరమైన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో మేలుచేస్తుంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.




# కండలేరులో చేపల మాఫియా పై చర్యలు తీసుకోండి

**అక్టోబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** కలెక్టరేట్ ఎదుట నిరసన, ధర్నా, కలెక్టర్ గారికి వినతి, సానుకూలంగా స్పందించి న కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ జేడీ గారిని ఆదేశించిన కలెక్టర్.కండలేరు జలాశయం లో అక్రమంగా చేపల వేట సాగిస్తూ యానాదుల పొట్టకొడుతున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ రోజు యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి నిరసన తెలియజేయండమైనది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, చేపల మాఫియా కు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబూని పెద్ద ఎత్తున నినదించడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య మాట్లాడుతూ కండలేరు జలాశయం పరిధిలో 25 కాలనీలో 400 మంది సభ్యత్వం కల్గి ఉన్నారని, వేలాది మంది యానాదులు జలాశయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే కొంతమంది ముఠా గా ఏర్పడి ఇతర జిల్లాల నుంచి సంబంధం లేని వ్యక్తులను తీసుకొచ్చి అక్రమంగా చేపల వేట సాగిస్తూ యానాదుల పొట్ట కొట్టడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరగా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ జేడీ గారిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, యూత్ లీడర్ బిట్రా ప్రసాద్, సోమయ్య పాల్గొన్నారు.




# రాష్ట్రంలో కల్తీ మద్యం బెల్ట్ షాపులు పై ర్యాలీ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని


**ఆళ్లగడ్డ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కల్తీ మద్యం, బెల్టు షాపుల నిర్వహణ యదేచ్ఛగా కొనసాగుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆళ్లగడ్డలో సోమవారం వైసీపీ శ్రేణులు అన్నమయ్య జిల్లాలో కోట్లాది రూపాయల భారీ కల్తీ మద్యం పట్టుబడిన ఘటనలో ప్రభుత్వ వైఫల్యంపై పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి 4 రోడ్ల కూడలికి వచ్చి స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం నుండి ఎక్సైజ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఎక్సైజ్ సీ.ఐ. విజయ్ కుమార్ కు మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం దందాకు




అడ్డు ఆపు లేకుండా పోయిందని విమర్శించారు. అన్నమయ్య జిల్లాలో జరిగిన సంఘటన నే ఇందుకు ఉదాహరణ అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని మాజీ ఎమ్మెల్యే గంగుల డిమాండ్ చేశారు. బెల్టు షాపులు, అక్రమ మద్యం నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఉద్యమాలు చేపడుతుందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.

## జగపతినగరం శ్రావణి దుర్గ ఆలయం వద్ద భారీ అన్నదానం.




**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామ శివారున ప్రత్తిపాడు వెళ్ళే దారిలో వేంచేసియున్న శ్రావణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవినవరాత్రుల ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ నిర్మాణ కర్తలు జగపతినగరం గ్రామానికి చెందిన చిట్టిబోయిన సూర్యనారాయణ, తలుపులమ్మ దంపతులు, తోపాటు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్తలు చిట్టిబోయిన సూర్యనారాయణ, తలుపులమ్మ దంపతులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన శ్రావణిదుర్గ అమ్మవారి ఆలయం వద్ద ప్రతి సంవత్సరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అన్న దాన కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించిన ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ అన్నదానం కార్యక్రమానికి జగపతినగరం,కిర్లంపూడి, చిల్లంగి, వేలంక, సింహాద్రిపురం, ప్రత్తిపాడు, చుట్టు ప్రక్కల గ్రామాలకు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు తరలివచ్చి అన్నప్రసాదములు స్వీకరించారు.

## లైసెన్సులు లేకుండా టపాకాయలు విక్రయిస్తే కఠిన చర్యలు.




**ఆళ్లగడ్డ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** రూరల్ సీ ఐ మురళీధర్ రెడ్డి ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా దుకాణదారులు ఎవరైనా లైసెన్స్ లేకుండా బాణాసంచా విక్రయాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సీ.ఐ మురళీధర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం తమ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ రూరల్, చాగలమర్రి, దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలలో దీపావళి బాణాసంచా విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ లైసెన్సు పొందిన వ్యాపారులే టపాకాయలను విక్రయాలు చేయాలన్నారు. వ్యాపారస్తులు టపాకాయల విక్రయం కోసం తహసిల్దార్ నుండి అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా వైసిపి కోటి సంతకాల సేకరణ




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మన ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు అనగా 14 /10/ 25 వ తేదీ ఉదయం 9:00 గంటలకు ప్రొద్దుటూరు నడిబొడ్డున గల శివాలయం సర్కిల్ నందు కోటి సంతకాల సేకరణకార్యక్రమం ప్రారంభమగును. కావున ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల పదవులలో గల వారందరూ, జిల్లా రాష్ట్ర స్థాయి పదవులలో గల నాయకులు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు అందరూ హాజరు కావాల్సిందిగా కోరడమైనదని వైసిపి పార్టీ వర్గాలు తెలిపాయి.

## స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ఆవిష్కరణ




**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ సోమవారం తన కార్యాలయ ఛాంబర్లో స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా స్త్రీనిధి సభ్యులు తమ రుణ వాయిదాలను సులభంగా అర్థం చేసుకొని, యాప్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేయడం ద్వారా సమయానుసారంగా చెల్లింపులు పూర్తి చేయవచ్చని సూచించారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా. ప్రభావతి గారు మాట్లాడుతూ "స్త్రీనిధి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన మరింత బలోపేతం కావాలంటే రుణ వాయిదాలను సమయానికి చెల్లించడం అత్యవసరం. పోస్టర్లో చూపిన సూచనలను అనుసరించి ప్రతి సభ్యురాలు యాప్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయాలని అన్నారు. ఈ పోస్టర్ లు ప్రతి గ్రామంలో సచివాలయం మరియు జన సంచారం ఎక్కువగా ఉండే చోట అంటించేలా సీసీ మరియు మండల ఏపిఎం లు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం హేమంత్ కుమార్, ఎల్డీఎం రవి కుమార్ మరియు స్త్రీనిధి మేనేజర్లు పాల్గొన్నారు.

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతుల గారాలపట్టి ధ్రువిజాక్ష పుట్టినరోజు వేడుకలు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** పోలవరం మండలం చేగొండపల్లి స్వ గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు ముద్దుల గారాల పట్టి ధ్రువిజాక్ష పుట్టినరోజు వేడుకలు చేగొండపల్లి పార్టీ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గ్రామస్థులు, స్థానికులు శు భాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు పాల్గొని ధ్రు విజాక్ష కి, పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ధ్రువిజాక్ష ను ఆశీర్వదించారు.

# నూతన జీఎస్టీ పేదలకు వరం





- రాష్ట్ర ఆదాయం తగ్గినా ప్రజా ప్రయోజనాలే కూటమి లక్ష్యం
- జీఎస్టీ చారిత్రక సంస్కరణలకు మద్దతు తెలిపిన తొలి రాష్ట్రం ఏపీ
- ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** నూతన జీఎస్టీ 2.0 పేద , సామాన్య , మధ్య తరగతి ప్రజలకు వరమని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలసలో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఆముదాలవలస పట్టణంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తగ్గించిన జీఎస్టీ ప్రకారం కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై నూతన జీఎస్టీ విధానం ప్రకారం రేట్లు అమలవుతున్నాయో లేదో ప్రజలు తెలుసుకోవాలని అవగాహన పెంచుకోవాలన్నారు.వ్యాపారులు తప్పుడు జీఎస్టి బిల్స్ వేస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రజలలో పన్నుల చెల్లింపు పట్ల అవగాహన పెంచడం, తగ్గించిన జీఎస్టి వలన ప్రజలకు ఎంతో మేలని జీఎస్టీ 2.0 ఫలాలు అందరికీ దక్కాలని పారదర్శకమైన వాణిజ్య వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినంద నీయమని తెలిపారు. జీఎస్టి 2.0 ద్వారా దేశ ,రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు ఆత్కాలికంగా తగ్గినప్పటికీ భవిష్యత్తులో ప్రజలు కొనుగోలు శక్తి పెరగడం వలన దేశ, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక వనరులు పెరిగి భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థ గా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు నిబద్ధతతో పన్నులు చెల్లించి సమాజాభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య శాఖ అధికారులు, వ్యాపార ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు , ప్రజలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# టిడిపి సాముచిత స్థానం కల్పిస్తుంది

: ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్

**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , (పోడూరు), అక్టోబర్ - 13** : నాడు సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీని అన్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించారు. ఈ క్రమంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పాలకొల్లు శాసనసభ్యులు, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ అభివృద్ధికి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని, నిబద్ధత అంకితభావంతో పనిచేసే వారికి టిడిపి ఎప్పుడూ మంచి గుర్తింపునిస్తుందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని గుర్తిస్తారు అన్నారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనను గుర్తించి మండల కమిటీలో స్థానాన్ని కల్పించిన మహోన్నత నాయకుడు అన్నారు. బూత్ కమిటీ కన్వీనర్ గా పదేళ్లపాటు 10 బాధ్యతలు అప్పగించడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు, నాసతీమణి రాజమణికి జిన్నూరు సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యురాలుగా పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు రుణపడి ఉంటారని, ఆయన తనకిచ్చిన పార్టీ బాధ్యతలను శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పార్టీలో తన పదవిని బలపరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిన్నూరులో టిడిపి కుటుంబ సభ్యులందరికీ తనకిచ్చిన పదవి బాధ్యతలకు కృతజ్ఞత కలిగినవాడనై, పార్టీ, గ్రామ కమిటీ తనపై పెట్టిన నమ్మకాన్ని పూర్తి న్యాయం చేస్తానని, మంత్రి రామానాయుడు, పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ ప్రతిష్టకు గౌరవానికి బలోపేతానికి కృషి చేస్తానని, గ్రామ కమిటీ సభ్యులందరికీ పేరు పేరు చొప్పున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పల శ్రీనివాస్, రాజమణి దంపతులను పలువురు అభినందించారు. పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, లంకలకోడేరు డిసి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, మాజీ సర్పంచి పాలవలస తులసిరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు పెన్మెత్స విశ్వనాథరాజు, ధనుంజయ్, తెలుగు యువత అధ్యక్షుడు జడ్డు సూరి, మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ల కోటి శ్రీరామమోహన్, కుక్కల సత్యనారాయణ, గుబ్బల శ్రీరామ్, జి.గోపాలకృష్ణ (జీకే), శంకు సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు రామలింగేశ్వరరావు, జిన్నూరు మాజీ ఉప



సర్పంచి యరకల శ్రీనివాస్, టిడిపి నర్సాపురం పార్లమెంటరీ విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి శంకు సుబ్రహ్మణ్యం, తదితరులు అభినందించారు.

# గుత్తి పట్టణంలో నకిలీ మద్యానికి వ్యతిరేకంగా ఎక్సైంజ్ పోలీస్ స్టేషన్ లో నిరసన

**గుత్తి రిపోర్టర్ గద్దల మోహన్ బాబు ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నకిలీ మద్యానికి వ్యతిరేకంగా సోమవారం తలపెట్టిన శాంతియుత నిరసన గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు గుత్తి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుత్తి పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు. గుత్తి ఎక్సైజ్ సిఐ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కల్తీ మద్యం తాండవం చేస్తోంది. త్రాగితే అనారోగ్యం లేదా మరణం. పేద, మధ్య తరగతి వారు త్రాగే తక్కువ ధర మద్యమే అధిక శాతం కూటమి నాయకులు అండదండలతో నకిలీ తయారైంది. కూటమి ప్రభుత్వం కేవలం ప్రజల నుండి ఆదాయాన్ని ఆశిస్తుందే తప్పా ప్రజల ప్రాణాలను గురించి ఆలోచించడం లేదు. నాణ్యమైన మద్యం అందించి, సంక్షేమ పథకాలను అందిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం. ప్రజలు ప్రస్తుతం సంక్షేమ పథకాల గురించి కాకుండా కేవలం నకిలీ మద్యం అందించి తమ భర్తల, తమ భర్తలను పోగొట్టుకున్న కుటుంబ పోషణ కష్టమై వారు వీధిన పడుతున్నారు అలాంటి వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ప్రతి కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ చైర్మన్ వన్నూర్ బి ఎంపీపీ గండ్లపాటి విశాలాక్షి మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్ నియోజకవర్గ లిమహిళ అధ్యక్షురాలు వరలక్ష్మీ యాదవ్ మాజీ కన్వీనర్లు హుసేన్ పిరా గోవర్ధన్ రెడ్డి, మరియు జిల్లా మహిళ నాయకురాలు డా.శాంతిప్రియ,తోట శ్రీదేవి టౌన్ మహిళ కన్వీనర్ హేమలత రెడ్డి రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు మైనుద్దీన్, రంగారెడ్డి గురుప్రసాద్ యాదవ్,సుభాష్ రెడ్డి వైపి బాబు రంగస్వామి రాజశేఖర్ రెడ్డి వై ఎండి ఫాయాజ్ ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పెద్దల సహకారంతో కల్తీ మద్యం ప్రతి వైన్ షాపులో పుష్కలంగా లభిస్తుందని దాన్ని సేవించిన ప్రజలు అనారోగ్యంతో, మృత్యువాత పడుతున్నారు. అన్ని ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారని. కల్తీ మద్యమును అరికట్టే విధంగా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని మెమరాండం ఇవ్వడం జరిగింది,రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం తయారీలో సూత్రదారులు,పాత్రదారులను వెంటనే అరెస్ట్ చేయాలనీ నిరసన తెలుపుతూ గుత్తి పట్టణంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్



ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం, వరదరాజులు, రమణ ,నరేష్, దస్తగిరి, హమ్మలి రామంజి,రమేష్ రెడ్డి, సర్పంచులు ధర్మపురం చంద్ర, బచూపల్లి రమేష్ బాబు నాయుడు, మముడూర్ రామాంజ నేయులు లక్ష్మి కాంత్ రెడ్డి ఎంపీటీసీ ఈరన్న గౌడ్,లలేప్ప, మహిళల నాయకురాల్లు లావణ్య రెడ్డి భాగ్యలక్ష్మి సుజాత వెంకటలక్ష్మి లక్ష్మీదేవి కరిష్మా సుగుణ విజయలక్ష్మి రూరల్ మరియు అర్బన్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు

## అక్రమంగా నిల్వ చేసిన భారీ టపాసుల గోదాము స్వాధీనం

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తనపల్లి గ్రామంలో అక్రమంగా టపాసులు నిల్వ చేసి విక్రయిస్తున్న ఒక వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లుగా తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సీఐ తెలిపిన వివరాల మేరకు 12-10-2025వ తేదీ రాత్రి పోలీసులు జరిపిన దాడిలో సుమారు రూ. 5,00,039/- (ఐదు లక్షల ముప్పై తొమ్మిది రూపాయలు) విలువైన టపాసులను స్వాధీనం చేసుకున్నారు. తనపల్లి గ్రామంలోని నివాస సముదాయాల మధ్య ఒక రేకుల షెడ్‌ను అద్దెకు తీసుకున్న కొల్లు దామోదరరెడ్డి (వయస్సు: 63 సంవత్సరములు), తండ్రి: లేట్ చెంగారెడ్డి, చిగురవాడ గ్రామం, తిరుపతి రూరల్ మండలం) తమిళనాడు నుండి టపాసులు తీసుకువచ్చి, ఎటువంటి లైసెన్స్, అనుమతులు లేకుండా వాటిని అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్నాడు. నిందితుడు ఎటువంటి ప్రమాద నివారణ చర్యలు తీసుకోకుండా నివాస ప్రాంతంలో టపాసులు ఉంచడంతో భద్రతా ప్రమాణాలకు విఘాతం కలిగింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు దామోదరరెడ్డిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడుల్లో తిరుచానూరు ఎస్సై అరుణ, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మొగుళ్ళపల్లి సత్రం ఆస్తులను ఆధునిక నిర్మాణాలతో వినియోగంలోకి తేవాలి

బిజెపి నేత మిడతల రమేష్



**అక్టోబర్ 13 నెల్లూరు జిల్లా (ప్రతినిధి ప్రజా జ్యోతి )** మొగళ్లపల్లి సత్రం ఆస్తులను ఆధునికరించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిపాలనాధికారి శ్రీలతకు బిజెపి నేత మిడతల రమేష్ వినత పత్రం ఇచ్చారు.. నెల్లూరు నడిబొడ్డు లో 100 కోట్ల విలువచేసే సత్రం ఆస్తులు శిథిలావస్థకు చేరాయి. మొగళ్లపల్లి వెంకటసుబ్బయ్య శ్రేష్టి పేద ప్రజల సేవా కార్యక్రమాల కోసం ఇచ్చిన విలువైన ఆస్తులు నిరుపయోగంగా ఉండడం బాధ కలిగిస్తుంది.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భవనాలు నిర్మించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. 100 కోట్లు విలువ చేసే ఆస్తులను ప్రజలకు ఉపయోగపడాలి.అలాగే ఈ నిర్మాణాల వలన దేవదాయ ధర్మదాయ శాఖకు ఆదాయం వచ్చేలా రూపకల్పన చేయాలని రమేష్ తన వింత పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, కంచర్ల నారాయణ యాదవ్, బుధవరపు బాలాజీ,కళ్ళు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్య ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలి


జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




**అక్టోబర్ 13 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, డిపివో శ్రీధర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం అరికట్టాలి

పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 13** అనధికార మద్యం విక్రయాలను అరికట్టాలని, నకిలీ మద్యం కేసును సిబిఐకి అప్పగించాలంటూ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైసిపి నాయకులు సోమవారం నిరసన తెలిపారు. పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. పోలవరం మండలం ఎటుగట్టు నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ఎక్సైజ్ సీఐ వీర బ్రహ్మం వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పిటిసి కలుం హేమ కుమారి, వైస్ ఎంపీపీ మీడియం సింగరాజు, వైసీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, సుంకర కొండ బాబు, సొబ్బన మోహన్, ఫాతి మున్నిసా, బి. అప్పారావు, దత్తి. కొండలరావు, పొడుం శ్యామ్, ఈర్నాల జాన్, తదితరులు, పాల్గొన్నారు.

## పీఎం నరేంద్ర మోడీ సభ గురించి మండల నాయకులతో సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** ఈనెల 16వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లాకు రానున్న పీఎం నరేంద్ర మోడీ సభకు వెళ్లేందుకు, ఎంపీడీఓ మండల అధికారులతో, మరియు మండల కన్వీనర్లు టిడిపి ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకొని మీటింగ్ ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భార్గవ్ రామ్ ,టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా జడ్డు సూరి హ్యాట్రిక్

**క్రమశిక్షణ, అంకితభావ సేవ హ్యాట్రిక్ కారణం**
**భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలంటే గ్రామ కమిటీ అభినందనలు**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, అక్టోబర్ - 13 :** కార్యదీక్ష, క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదల తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలు. క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీ ప్రతి ప్రతిష్టకు, బలోపేతానికి నాయకులకు కార్యకర్తలకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. చిన్నతనం నుంచి తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానం, ఆయన పార్టీ సేవలో మంచి గుర్తింపును తెచ్చాయి. అందుకే యుక్తవయసులోనే పాలకొల్లు ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమల రామానాయుడు సారథ్యంలో పార్టీ సేవలకు గాను మండల తెలుగు యువత అధ్యక్షునిగా మూడోసారి ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఉన్నతమైన తెలుగు దేశం పార్టీలో మండల తెలుగు యువత అధ్యక్షునిగా నియమించి నందుకు రాష్ట్ర జలవనురుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికను బలపరిచి తెలుగు యువత మండల అధ్యక్షుడిగా ఎందుకు కారణమైన జిన్నూరు టిడిపి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సీనియర్ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తారని జడ్డు సూరి తెలిపారు. పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, లంకలకోడేరు డిసి గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, మాజీ సర్పంచి పాలవలస తులసిరావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు పెన్మెత్స విశ్వనాథరాజు, ధనుంజయ్, తెలుగు యువత అధ్యక్షుడు జడ్డు సూరి, మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ల కోటి శ్రీరామమోహన్, కుక్కల సత్యనారాయణ, గుబ్బల శ్రీరామ్, జి.గోపాలకృష్ణ (జీకే), శంకు సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు రామలింగేశ్వర రావు, జిన్నూరు మాజీ ఉప సర్పంచి యరకల శ్రీనివాస్, టిడిపి నర్సాపురం పార్లమెంటరీ విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి శంకు సుబ్రహ్మణ్యం, తదితరులు అభినందించారు.



## రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో విషాదం

- కరెంట్ షాక్ తో యువకుడు మృతి
- ఓ ఇంట్లో గ్రీజర్ మరమ్మత్తు చేస్తుండగా సంభవించిన ప్రమాదం
- చికిత్స పొందుతూ మరణించిన పుల్లాజిపేట వాసి
- కుటుంబంలో అలుముకున్న విషాద ఛాయలు
- కుటుంబ పెద్దని కోల్పోయి దిక్కు తోచని స్థితిలో కుటుంబ సభ్యులు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రెక్కాడితే గాని డొక్కాడిన కుటుంబం లో విషాదం అలుముకుంది. వివరాల్లోకి వెళ్తే పొందూరు మండలం పుల్లాజీ పేట ( రెడ్డిపేట ) గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్ తో జాడ ఉమామహేశ్వర రావు (38) అనే యువకుడు మృతి చెందాడు. మండలం జాడపేట గ్రామానికి చెందిన ఉమా మహేశ్వర రావు 13 ఏళ్ల క్రిందట పుల్లాజీ పేటకు చెందిన నాగమణిని వివాహం చేసుకున్నాడు. దీంతో పుల్లాజీ పేట గ్రామంలోనే ఎలక్ట్రీషియన్ గా స్థిరపడ్డాడు. సోమవారం గ్రామంలో పి సుబ్బారావు ఇంట్లో గ్రీజర్ మరమ్మత్తు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య నాగమణి తో పాటు 6 వ తరగతి చదువుతున్న కుమార్తె ఉంది. ఈయన మృతితో కుటుంబం తో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ పెద్దని కోల్పోవడం తో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో తీవ్ర దుఃఖం లో మునిగి పోయారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ నెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్, మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు , బాబ్జి పిలుపునిచ్చారు**

**ప్రజా జ్యోతి పత్తికొండ** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ నెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్, మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు బాబ్జి పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్తికొండ నియోజక వర్గంలోని 5 మండలాల టీడీపీ బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయి ఇంచార్జిలు, బీజేపీ, జనసేన పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పరిశ్రమలు, పెట్టు బడులు వస్తున్న క్రమంలో ప్రధాని చేతులమీదుగా వాటిని ప్రారంభించే లక్ష్యంతో ఇక్కడ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ తగ్గింపు వల్ల రూ.2లక్షల కోట్లు ఆదాయం పడిపోయినా ప్రజా సంక్షేమం కోరి జీఎస్టీ తగ్గించారన్నారు. జీఎస్టీ తగ్గింపు విషయం ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత కూటమి నాయకులపై ఉందన్నారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ప్రధాని దర్శించుకోనున్నట్ల తెలిపారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత తొలిసారి ప్రధాని ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం నిర్దేంచిన లక్ష్యానికి మించి జనసమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## హమాలీలకు ప్రమాద బీమా, పెన్షన్ పథకాలతో కూడిన సమగ్ర చట్టం చేయాలి

**సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర**



**ప్రజా జ్యోతిపత్తికొండ** పత్తికొండ పట్టణంలో ఉన్న బజారు హమాలీల మండల మహాసభ స్థానిక సిఐటియు కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీలకు ప్రమాద బీమా, పెన్షన్ పథకాలతో కూడిన సమగ్ర చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని హమాలీలకు 45 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను పటిష్ట పరచాలని కార్మికుల హక్కులను కాలరాస్తున్న చట్టాలను వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డు, సంక్షేమ నిధి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బజారు హమాలీల కార్యదర్శిగా ఉరుకుందును రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పులికొండ, లక్ష్మన్న, మాధవ్ కృష్ణ, తిన్న మాణిక్యం, మునెప్ప, సుంకన్న, లక్ష్మన్న, చంద్రుడు, మద్దిలేటి, వెంకన్న, చిన్న రాముడు, రామాంజనేయులు, ఆనంద్, మద్దయ్య, పులి, తదితరులు పాల్గొన్నారు


## మోడీ గారు ఈనెల 16వ తేదీన కర్నూల్ లో జరుగు సభలో వాల్మీకులకు 2019 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంపై మాట్లాడాలి

**బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి**

**ప్రజా జ్యోతి పత్తికొండ** బోయ వాల్మీకి సమితి బివిఎస్ ముఖ్య నాయకులతో సమావేశం జరిపి అనంతరం బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి మాట్లాడుతూ బోయ వాల్మీకులకు గౌరవనీయులు పెద్దలు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 2019 ఎన్నికల్లో కర్నూలు ఎస్టీ బీసీ కాలేజ్ గ్రౌండ్ లో పార్థసారథి గారు కర్నూలు ఎంపీగా పోటీ చేసినప్పుడు ఆ సభ సందర్భంగా మోడీ గారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఆంధ్రప్రదేశ్లో ఉన్న వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారు నరేంద్ర మోడీ గారి మాటలు విని బోయ వాల్మీకులు ఆంధ్రప్రదేశ్లో బిజెపి ప్రభుత్వం ఏ పార్టీకి ఓటు వేయమంటే ఆ పార్టీకి ఓటు వేసి గెలిపించడం జరిగింది. 2019లో 2024లో కూడా మోడీ గారి ఆదేశాలనే పాటించి వారు చెప్పిన రాజకీయ పార్టీలకే ఓట్లు వేసి గెలిపించినటువంటి వాల్మీకుల కు ఎస్టి పునరుద్ధరణ చేస్తానన్న హామీని ఈనెల 16న కర్నూల్ జిల్లా ఓర్వకల్లు లో జరుగుతున్న మోడీ గారి బహిరంగ సభ లో వాల్మీకులకు క్లారిటీ ఇవ్వాల్సిందిగా వార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాల్మీకి సీనియర్ నాయకులు జొన్నగిరి బాలన్న, చక్రాల శీను, డివి నాయుడు,నరశ్యామల సుంకన్న,దుదెకొండ శివన్న, నలగదిద్ది లక్ష్మన్న,కోతి కొండ రంగస్వామి,సుంకన్న, మారెళ్ల కాశి తదితరులు పాల్గొన్నారు.



## డివైడర్ను బైక్ ఢీకొని వ్యక్తి మృతి



**ఆళ్లగడ్డ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మలదిన్నె సమీపంలో నేషనల్ హైవేపై సోమవారం సాయంత్రం ఆళ్లగడ్డ నుంచి చాగలమర్రి వైపు బైకుపై వస్తున్న వ్యక్తి అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టడంతో అక్కడక్కడ మృతి చెందారు. మృతుడు కడప జిల్లా రాజుపాలెం మండలం గాదె గూడూరు గ్రామానికి చెందిన జయచంద్రారెడ్డి గా గుర్తించారు.మృతదేహాన్ని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి ఆళ్లగడ్డ పోలీసు లు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



**బాపట్ల అక్టోబర్ 13 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి, వారి సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ ప్రజల అర్జీలు సవివరంగా విని, గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం కొంతమంది నడవలేని అర్జీదారుల వద్దకు చిన్న బిడ్డ తల్లి వద్దకు కలెక్టర్ స్వయంగా వెళ్లి అర్జీలు అందుకని పరిశీలన చేసి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు సంతమాగులూరు మండలంలో పెండింగ్‌లో ఉన్న అర్జీలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి గైర్హాజరైన ఆర్అండ్‌బీ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఎస్ఇలకు సంజాయిషీ నోటీసులు ఇవ్వాలని సూచించారు.జిల్లాలో ప్రధాని కుసుమ్ పథకం కింద 7 సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.అలాగే ఈనెల 13 నుండి 17 వరకు సి.పి.ఆర్ వారోత్సవాలు నిర్వహించాలని తెలిపారు. చీరాల ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీదేవి సి.పి.ఆర్ డెమో ప్రదర్శించారు. కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, డిప్యూటీ కలెక్టర్ లవన్న తదితర అధికారులు పాల్గొన్నారు.

## శాలిహుండం భూములపై ఆక్రమధారుల డేగకన్ను

**- సర్వే నెంబర్ 241 లో ఎటువంటి లీజు లేకుండా ఆక్రమణకు పాల్పడుతున్న పొందూరు వాసి**
**- సుమారు 50 సెంట్ల భూమిని జేసీబీ తో చదును**
**- అనధికారంగా భూమి చదును చేస్తున్న వ్యక్తిపై ట్రస్ట్ చైర్మెన్ మధురెడ్డి పిర్యాదు**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో ఉన్న శాలిహుండం భూములపై ఆక్రమణదారుల కన్ను పడింది. మండల కేంద్రంలో 241 సర్వే నెంబర్ లో ఉన్న శాలిహుండం భూమికి ఆక్రమణకు గురైంది. రాపాక ,పొందూరు కు ఆనుకుని ఉన్న శాలిహుండం ట్రస్టు కు సర్వే నెంబర్ 241 లో అత్యంత విలువైన 89 సెంట్ల స్థలం ఉంది . ప్రస్తుతం ఇక్కడ సెంటు సుమారు రూ. 10 నుండి 15 లక్షలు వరకు పలుకుతోంది. ఈ స్థలంలో ఎటువంటి లీజు లేకుండా సుమారు 50 సెంట్ల భూమిని పొందూరు పట్టణానికి చెందిన వ్యక్తి జేసీబీ తో చదును చేయించారు. దీంతో ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారంగా శాలిహుండం భూమిని చదును చేసిన వ్యక్తిపై పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ కు శాలిహుండం ట్రస్టు చైర్మెన్ మధు రెడ్డి పిర్యాదు చేశారు. ఆక్రమణకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# నూతన ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలి





**: మండల విద్యాధికారి గోవిందు.**

**నూతన డీఎస్సీ 2025 ఉపాధ్యాయుల సందడి**

**నందవరం: అక్టోబర్ 13.(ప్రజా జ్యోతి ):** 2025 డీఎస్సీ ద్వారా ఎంపిక కాబడి విధులలో చేరడానికి వచ్చిన నూతన ఉపాధ్యాయులందరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని నందవరం మండల విద్యాధికారి -1 గోవిందు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించి, ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని, అంతేకాకుండా తమ వంతు విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. 2025 డీఎస్సీ ద్వారా ఎంపిక కాబడిన నూతన ఉపాధ్యాయులు నందవరం మండల విద్యాధి కార్యాలయం నందు ఉపాధ్యాయుల చాలా సందడిగా కనిపించింది. పాఠశాల విధుల్లో చేరడానికి వచ్చిన నూతన ఉపాధ్యాయుల సర్టిఫికెట్స్ పరిశీలన చేశారు. 47 మంది ఎస్జీటీలు, ఫిజికల్ డైరెక్టర్స్ 5 మంది, స్కూల్ అసిస్టెంట్లు హిందీ నలుగురు, స్కూల్ అసిస్టెంట్లు ఉర్దూ నలుగురు మొత్తము 60 మంది ఉపాధ్యాయులు మండల పరిధిలోని వివిధ పాఠశాలలో విధుల్లో చేరారన్నారు. మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్, మండల విద్యాశాఖ సిబ్బంది ఎంఐఎస్ ప్రసాద్, డిటిపి శైలజ, సిఆర్ఎంటి లు ఉరుకుందు, పుల్లన్న, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలి - ఉపాధ్యాయ సంఘాలు ( ఎస్ టి యు), (యు టి ఎఫ్), (ఏ పి టి ఎఫ్). ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘాలు ఎస్ టి యు, నాయకులు బసవరాజు, ప్రసన్నరాజు, యుటిఎఫ్ నాయకులు దావీదు, ఎల్లప్ప, దేవపాల్, ఏపీటీఎఫ్ నాయకులు కాసింజి, ఎండి శ్రీనివాసులు, జట్టప్ప వెంకటేశ్వర్లు లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని, ఈ వృత్తిలోకి రావడానికి ఎంతో కష్టపడి కఠినమైన పోటీని ఎదుర్కొని ఈ ఉద్యోగంలో ప్రవేశించారన్నారు. మన పాఠశాలకు వచ్చే పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు వారిని మన పిల్లలుగా భావించి నాణ్యమైన నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు గోవిందు, రఘునాథ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, చంద్రమోహన్, శివశంకర్, రామలింగమ్మ ,రంగస్వామి నాగభూషణ్ రెడ్డి మహబూబ్ బాషా, రాముడు , వెంకట రాముడు, భాగ్యరాజు , జయరాజు, పరమేష్ ,రాజేష్ మద్దయ్య, మహేష్, నరసన్న ,వీర నాగేంద్ర ,శరత్ కుమార్, ఉరుకుందు, మండల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై పంజా.

**శిరివెళ్ల అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** కాలుష్యంపై సమరం: సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప వరుసగా కురుస్తున్న వర్షాలు ఒక పక్క గ్రామం చుట్టూ మాగాణి పంట పొలాలు మరో పక్క ఉండటం వల్ల దోమలు స్వైర విహారం చేయడానికి ప్రయత్నిస్తుండగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప కాలుష్య నివారణ చర్యలతో ముందుగానే పంజా విసురుతున్నారు. ఇక్కడ, అక్కడ అనే తేడా లేకుండా ఏదో ఒక గ్రామాలలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, చలి జ్వరాలు పంజా విసురుతున్న నేపథ్యంలో కోటపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ పారిశుధ్య నివారణ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నారు. సీజనల్ వ్యాధులకు కారణమవుతున్న దోమలను నియంత్రించేందుకు కోటపాడు గ్రామంలో వాడవాడలా కాలుష్య నివారణ చర్యలు చేపట్టారు. సీజనల్ వ్యాధులకు కారణమైన దోమలను నియంత్రిస్తే వ్యాధులు తగ్గిపోతాయనే అభిప్రాయంతో దోమల నివారణకు ఉక్కుపాదం మోపుతున్నారు. వ్యాధులు ప్రభలక ముందే ముందు జాగ్రత్త చర్యగా పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తూనే దోమల పై దండ యాత్ర చేస్తున్నారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువలు మురికి నీటి ప్రవాహంలలో నీరు నిలువ ఉండకుండా దోమలు బ్యాక్టీరియా లార్వాలపై శానిటేషన్ కెమికల్ తో పాటు పాగింగ్ స్ప్రే ద్వార ఉక్కుపాదం మోపుతూ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర చర్యలు చేపట్టారు.



గ్రామంలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని ప్రజల ఆరోగ్య రక్షణకు అభివృద్ధికి అధిక ప్రాదాన్యత ఇస్తున్నానని సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప తెలియజేశారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంత వరకు అభివృద్ధి సంక్షేమం ఆరోగ్యం అందించేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప. పంచాయతీ సెక్రెటరీ మనోహర్. గ్రామ నాయకులు వంకదార సుబ్బా సత్యనారాయణ స్పష్టం చేశారు.

# నూతన జీఎస్టీ పేదలకు వరం

**- ఆర్డీవో చంద్రమోహన్ - మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**

**బద్వేల్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్)** నూతన జీఎస్టీ 2.0 పేద సామాన్య , మధ్య తరగతి ప్రజలకు వరమని ఆర్డీవో చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అన్నారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై బద్వేల్ పట్టణంలో ఆర్డిఓ ఆఫీస్ వద్ద నుండి మార్కెట్ యార్డ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తగ్గించిన జీఎస్టీ ప్రకారం కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై నూతన జీఎస్టీ విధానం ప్రకారం రేట్లు అమలవుతున్నాయో లేదో ప్రజలు తెలుసుకోవాలని అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపారు లు తప్పుడు జిఎస్టి బిల్స్ వేస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు ప్రజలలో పన్నుల చెల్లింపు పట్ల అవగాహన పెంచడం, తగ్గించిన జిఎస్టి వలన ప్రజలకు ఎంతో మేలని జీఎస్టీ 2.0 ఫలాలు అందరికీ దక్కాలని పారదర్శకమైన వాణిజ్య వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినంద నీయమని తెలిపారు. జిఎస్టి 2.0 ద్వారా దేశ ,రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు తాత్కాలికంగా తగ్గినప్పటికీ భవిష్యత్తులో ప్రజలు కొనుగోలు శక్తి పెరగడం వలన దేశ, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక వనరులు పెరిగి భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థ గా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు





నిబద్ధతతో పన్నులు చెల్లించి సమాజాభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, వ్యాపార ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర అలల తాకిడికి ఐదు యువజీవితాలు బలైపోవడం దురదృష్టకరం

**కలెక్టర్ వినోద్ కుమార్**

**బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా చీరాల మండలం ఓడరేవు సముద్ర తీరంలో ఆదివారం సాయంత్రం ఐదుగురు యువకులు అలల తాకిడికి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.సోమవారం రాత్రి ఓడరేవు బీచ్ వద్ద గాలింపు చర్యలను ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక, మత్స్యశాఖ అధికారులతో కలసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఒక మృతదేహం ఇప్పటివరకు దొరికింది. మిగిలిన ఒక్క మృతదేహాన్ని వెలికితీయడానికి 10 బోట్లు, 6 డ్రోన్ కెమెరాలు, 10 మంది గజ ఈతగాళ్లు, 10 మంది వి.ఆర్.ఓ లు కలసి ఇటు 4 కిమీ, అటు 4 కిమీ పరిధిలో



గాలిస్తున్నారు. రేపు ఉదయానికి మృతదేహాన్ని వెలికితీయగలమని ఆశిస్తున్నామని తెలియ జేశారు. మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బీచ్ ప్రాంతాల్లో భద్రతా చర్యలు కఠినతరం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, అగ్నిమాపక అధికారి నవీన్, తహసీల్దార్ కె. గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కోటపాడు టిడిపి నేతలు



**శిరివెళ్ల అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లబ్ధిదారులకు టిడిపి నేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు కోటపాడు గ్రామ ప్రజలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని శకుంతలమ్మ తెలిపారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ రీసన్ కార్డులు అందుతాయి అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్మార్ట్ రేషన్ కార్డులను స్కాన్ చేసిన తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో, శకుంతలమ్మ, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ సురేష్ , పంచాయతీ సెక్రెటరీ మనోహర్, వీఆర్వో, తలారి పుల్లయ్య, మహిళా పోలీస్ ఆదిలక్ష్మి, టిడిపి నాయకులు బుసిరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పూడ్చడానికి స్థలం లేకుండా ముళ్ళ కంచ పొదలతో మూసుకుపోయిన హిందూ స్మశాన వాటిక

**శిరివెళ్ల అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి పక్కన ఉన్నహిందూ స్మశాన వాటిక ముళ్లకంచ పొదలతో ఆవరించిపోయింది స్మశాన వాటికలోకి వెళ్లడానికి పూడ్చడానికి స్థలం లేకచాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముళ్లకంచ పొదలను అధికారులు కానీ గ్రామ పెద్దలు గాని స్పందించి ముళ్ళ కంచ పొదలను తొలగించాలని సిరివెళ్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం.



**శిరివెళ్ల అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్** డాక్టర్ మందుల రామకృష్ణ ఈనెల 16వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు . మాధవ్ గారి ఆదేశాల మేరకు బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరం భారీ జన సమీకరణతో పాల్గొని బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దామని బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ మందుల రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో ముఖ్య ఉద్దేశంలో భాగంగా ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు బిజెపి రాష్ట్ర నాయకుడు పి వి ఎన్ . మాధవ పాల్గొనున్నారని అన్నారు. పీఎం నరేంద్ర మోడీ సభను బాధ్యతగా తీసుకొని ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.

## రీ సర్వే ఫీల్డ్ వెరిఫికేషన్...!





**సీతారామపురం అక్టోబర్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** మండలం దేవమ్మచెరువు గ్రామంలో రీ సర్వే ఫీల్డ్ వెరిఫికేషన్ సోమవారం ఆత్మకూరు ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే పి.శ్రీనివాస్,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారులు శ్రీనివాస్ శర్మ పర్యటించారు.తప్పులు లేకుండా రీ సర్వే చేయాలని ,గ్రామంలో ఏరైతుకు ఎలాంటి నష్టం జరగకుండా పకడ్బందీగా రీసర్వేను చేపట్టాలని సూచించారు.రీసర్వే వివరాలను మండల సర్వే ను శ్రీకాంత్ ని అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీకాంత్, వీఆర్వోలు బాలు,వెంకట్, సర్వేయర్లు నిఖిల్ ,రాజేంద్ర పాల్గొన్నారు.ద

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు...!



**సీతారామపురం అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా భర్తీ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సోమవారం సీతారామ పురం మండలం లోని పలు ఉన్నత పాఠశాలల్లో బాధ్యతలు తీసుకున్నారు. విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు ఎంఈవో షేక్ మస్తాన్ వలీ సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు.ఎంఈవో మాట్లాడుతూ.. మండలం లో మెగా డీఎస్సి 2025 ద్వారా 17 మంది టీచర్లు సోమవారం విధులకు హాజరయ్యారన్నారు.అందులో పది మంది స్కూల్ అసిస్టెంట్స్,6 టీజీటీ ఇద్దరు ఎస్జీటీలు ఉన్నారన్నారు. దీంతో అన్ని ఉన్నత పాఠశాలల్లో టీచర్ల కొరత కొంత మేర తీరినట్లు తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎంఈవో సూచించారు.జిల్లాలో ఎస్జీటీలో ఫస్ట్ ర్యాంకు సాధించిన షేక్ నాయబ్ రసూల్ మన మారుమూల ప్రాంతంలో ఉండటం హర్షించదగిన విషయం అన్నారు.నూతన టీచర్లకు పలువురు టీచర్లు,యూటీఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు.

# ఇచ్ఛాపురం లో నకిలీ మద్యం పై వైఎస్సార్సీపీ రణభేరి

- గాలి ,వానను లెక్కచేయకుండా కొనసాగిన నిరసన - నకిలీ మద్యాన్ని అరికట్టాలి అంటూ నినాదాలు
- కూటమి పాలనలో ఏరులై పారుతున్న మద్యం - నకిలీ మద్యంపై తక్షణమే సిబిఐ విచారణ చేపట్టాలి : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం - కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరి
- మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలి : జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ
- నకిలీ మద్యంతో క్షీణిస్తున్న ప్రజల ఆరోగ్యం - యద్దేశ్చగా తయారు అవుతున్న నకిలీ మద్యం
- నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమల మార్చిన కూటమి : రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు





**ఇచ్ఛాపురం , ప్రజా జ్యోతి న్యూస్ :** వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కల్తీ మద్యం పై నిరసనగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం లో వైసీపీ శ్రేణులు పోరుబాట పట్టారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయ కర్త ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ ,మాజీ శాసన సభ్యులు పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, రాష్ట్ర కార్యదర్శి( పార్లమెంట్ ) ,వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,బీసీ సెల్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్ ,నాలుగు మండలాల వైసిపి శ్రేణులు పాల్గొని గాలి ,వానను సైతం లెక్క చేయకుండా నకిలీ మద్యాన్ని వ్యతిరేకిస్తూ రణభేరి మోగించారు.కూటమిపాలనకు వ్యతిరేకంగా నకిలీ మద్యాన్ని అరికట్టాలని నినాదాలు చేశారు. నకిలీ మద్యాన్ని అరికట్టి , నిందితులను అరెస్ట్ చేయాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నకిలీ మద్యం ఏరులై పారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. నకిలీ మద్యం గుట్టు తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు , బార్లు ,బెల్టు షాపులపై ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. కల్తీ మద్యం పై సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిరియా విజయ మాట్లాడుతూ కల్తీ మద్యంతో కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలను హరిస్తుందని అన్నారు. నకిలీ ,కల్తీ మద్యం వల్ల సుమారు 428 మంది ప్రాణాలను కోల్పోయారని ,ఆయా కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ,మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యం యధేశ్చగా తయారు అవుతుందని , నకిలీ మద్యాన్ని తయారీని ఒక పరిశ్రమల కూటమి ప్రభుత్వం మార్చిందన్నారు. కల్తీ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం కీణిస్తుందని ,ప్రజల ఆరోగ్యం కోసం నాడు ప్రభుత్వ హయాంలోని మద్యం షాపులు నడిపేలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సర్పంచులు ఎంపిటిసిలు ,ఎంపీపీ లు , సర్పంచులు , మున్సిపల్ చైర్మన్ , జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు , ఇచ్ఛాపురం మండల పార్టీ అధ్యక్షులు , వివిధ హెూదాల్లో గల నాయకులు పాల్గొన్నారు.

# బోయ వాల్మీకులకు 2019 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంపై మాట్లాడాలి

బివిఎస్ పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి చెన్నకేశవులు నాయుడు
బివిఎస్ మండల అధ్యక్షుడు వి.వి.నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి** బోయ వాల్మీకి సమితి బివిఎస్ ముఖ్య నాయకులతో సమావేశం జరిపి అనంతరం బి వి ఎస్ తుగ్గలి మండల అధ్యక్షుడు వి వి నాయుడు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2019 ఎన్నికల్లో కర్నూలు ఎస్టీ బీసీ కాలేజ్ గ్రౌండ్ లో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కర్నూలు ఎంపీగా పోటీ చేసినప్పుడు ఆ సభ సందర్భంగా నరేంద్ర మోడీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఆంధ్రప్రదేశ్లో ఉన్న వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారు నరేంద్ర మోడీ మాటలు విని బోయ వాల్మీకులు ఆంధ్రప్రదేశ్లో బిజెపి ప్రభుత్వం ఏ పార్టీకి ఓటు వేయమంటే ఆ పార్టీకి ఓటు వేసి గెలిపించడం జరిగింది. 2019లో 2024లో కూడా మోడీ ఆదేశాలనే పాటించి వారు చెప్పిన రాజకీయ పార్టీలకే ఓట్లు వేసి గెలిపించినటువంటి వాల్మీకుల కు ఎస్టి పునరుద్ధరణ చేస్తానన్న హామీని ఈనెల 16న కర్నూల్ జిల్లా ఓర్వకల్లు లో జరుగుతున్న మోడీ బహిరంగ సభ లో వాల్మీకులకు క్లారిటీ ఇవ్వాల్సిందిగా వార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోయ వాల్మీకి సీనియర్ నాయకులు మాజీ ఎంపిటీసీ వల్లే వెంకటేష్, ఎంపీపీ స్కూల్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ చెలిమి ఈశ్వరప్ప, నేరేడు జళ్ళ శేఖర్, మాని కింద రంగస్వామి, చెలిమి రామాంజనేయులు, కారుమంచి రంగన్న, బంగారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వెన్నెముక రైతే..ఎమ్మెల్యే వసంత!




## వ్యవసాయంలో మరో విప్లవానికి నాంది డ్రోన్స్!

**జి.కొండూరు:( అక్టోబర్ 13 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు మరియు మైలవరం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) సోమవారం రెడ్డిగూడెం మండలంలోని రెడ్డికుంట గ్రామంలో వ్యవసాయ డ్రోన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ..రైతులు నూతన వ్యవసాయ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వ్యవసాయంలో మరో విప్లవానికి నాంది ఈ డ్రోన్స్ అని,ట్రాక్టర్లు నడవని తడి భూముల్లో కూడా పనిచేయటం డ్రోన్స్ ప్రత్యేకత అని తెలిపారు.అలాగే డ్రోన్స్ తో పంటపై ఖచ్చితమైన స్ప్రేయింగ్ వల్ల తెగులు, చీడపీడలు నియంత్రణకు సాధ్య పడుతుందని, భూములలో క్షేత్ర విశ్లేషణ, పొలాల స్థానాన్ని ఖచ్చితంగా గుర్తించవచ్చుని, సమర్థ వంతమైన పంట పర్యవేక్షణతో ఎదుగుతున్న మొక్కల ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలించవచ్చు అన్నారు. అలాగే విత్తనాలు విత్తడం, రసాయన ఎరువులు చల్లింపులో సమయం, ఖర్చు, శ్రమ ఆదా అవుతుందనిరైతుల శ్రమకు సాంకేతికత తోడవ్వాలి. వ్యవసాయ యాంత్రీకరణకు ఆద్యుడు సీఎం చంద్రబాబు అని,ఇటువంటి డ్రోన్స్ సాంకేతిక పరిజ్ఞానం సామాన్య రైతులకు కూడా చేరువలో ఉండాలన్నారు.ఖర్చులు తగ్గి చిన్న, మధ్య తరహా రైతుల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని....రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని, రైతుల సంక్షేమం, ప్రయోజనాల దిశగా కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు భూసేకరణను వేగవంతం చేయండి

కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం



**బాపట్ల అక్టోబర్13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఆర్డీవోలు, తహసిల్దార్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.జాతీయ రహదారులు 544 జి, 167ఏ, వినుకొండ గుంటూరు రోడ్డు, రొంపేరు కాలువ, నల్లమడ కాల్వ, గుంటూరు ఛానల్, సోలార్ ప్రాజెక్టు, సామాజిక భవనాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టేడియంల నిర్మాణం వంటి ప్రాజెక్టుల భూసేకరణపై వివరాలు ఆరా తీశారు. నిర్దేశిత గడువులోగా అన్ని భూసంబంధిత సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి.ఆర్.ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు ఉడతా అప్పారావుకు పలువురు పరామర్శ.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** సీనియర్ పాత్రికేయుడు,కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావుకు సోమవారం పలువురు పరామర్శించారు.అప్పారావు మాతృ మూర్తి ఉడతా నూకాలమ్మ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న కిర్లంపూడి మాజీ సొసైటీ చైర్మన్ చదలవాడ బాబి సోమవారం పరామర్శించి అప్పారావు కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సోమవారం పరామర్శించిన వారిలో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ మెంబర్ చదరం చంటిబాబు,టిడిపి నాయకులు కాళ్ళ వెంకటేష్,తోపాటు ఉమ్మిడిశెట్టి సత్తిబాబు, కూరగాయలు చిన్నా,పలువురు ప్రజాప్రతి నిధులు, అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపన్ని తెలియజేసారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశం




**బాపట్ల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ నిర్వహించారు. ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించి, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అర్జీలు మళ్లీ మళ్లీ రాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వత పరిష్కారం చూపాలి. బాధితులకు భరోసా కలిగించే విధంగా పోలీస్ శాఖ వ్యవహరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు అంశాలతో 66 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎమ్. శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీడీపిలో చేరిన వైసీపీ వైస్ ఎంపీపీ రమణి కుమారి

పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు అక్టోబర్ 13(ప్రజా జ్యోతి) :** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి టిడిపిలోకి వైసీపీ నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో గోనెగండ్ల వైసీపీ వైస్ ఎంపీపీ రమణి కుమారి, నియోజకవర్గ వైసిపి బీసీసెల్ అధ్యక్షులు మురళి నాయుడు,అనుచరులు దాదాపు 200 మంది టీడీపీ తీర్థం తీసుకున్నారు.పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు కూటమి పథకాలకు ఆకర్షతులై అలాగే ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి చేస్తున్న నియోజకవర్గం అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు పార్టీ పార్టీ బలోపేతానికి కృషి చేసి,సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి భారీ గజమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com